

APTEL/26/A2902

గ్లోబల్ వార్త
తెలుగు దినపత్రిక



సంపుటి : 01 | సంచిక : 71 | 02 - 11 - 2026 | సోమవారం | పేజీలు : 6 | వెల : 09 /-

Published In Srikakulam , Vijayanagaram , Vishakapatnam, Araku , Anakapalli , Kakinada , Narasapuram, Amalapuram, Rajamundry, Eluru , Machilipatnam , Vijayawada

జ్ఞానేశ్ జైలుకే! : రాహుల్

ప్రధాని , అమిత్ షా కూడా చట్టపరమైన చర్యలు ఎదుర్కోక తప్పదు


2లో

న్యూఢిల్లీ , నవంబర్ 01 (గ్లోబల్ వార్త) : బీజేపీ ఓట్ల చోరీ, 'సర్' పేరిట అక్రమాల్లోభాగస్వామి అయిన ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్ జైలుకు వెళ్లక తప్పదంటూ ఇండి కూటమి కదం తొక్కింది. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి

రాహుల్..మీరెప్పటికీ ప్రధాని కాలేరు!

ఓట్ల చోరీపై ప్రత్యేక సమావేశాల్లో చర్చించండి : విపక్ష నేతలకు కేంద్ర హోం మంత్రి సవాల్


6లో

న్యూఢిల్లీ , నవంబర్ 01 (గ్లోబల్ వార్త) : కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ ఎప్ప టికీ ప్రధాని కాలేరని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నా రు. ఆయన జీవితాంతం మాక్ పార్లమెంటులోనే ఉంటారని ఎద్దేవాచేశారు. 1984లో ఇదే రోజు సిక్కులపై దమనకాండ జరిగిందని.. దానిని విస్మరించి వారి మనోభావాలను దెబ్బతీసే విధంగా ఢిల్లీలో ఇండి కూటమి ర్యాలీ చేపట్టడంపై

దూసుకొస్తున్న 'మురసు' తుపాను

ఒంగోలు సమీపంలో తీరం దాటే అవకాశం!


6లో

అమరావతి , నవంబర్ 01 (గ్లోబల్ వార్త) : బంగాళాఖాతంలో ఏర్పడిన 'మురసు' తుపాను వేగంగా బలపడి ఆంధ్రప్రదేశ్ తీరం వైపు దూసుకొస్తోంది. ప్రస్తుతం నైరుతి, దానిని ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన


6లో

పులివెందులలో ఈ పరిస్థితికి


జగనే కారణం

నారా లోకేశ్

అమరావతి , నవంబర్ 01 (గ్లోబల్ వార్త) : పులివెందులలో ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులకు, శాంతిభద్రతల సమస్యకు జగనే పూర్తి కారణమని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను అత్యంత పారదర్శకంగా, ప్రజాస్వామ్య యుతంగా నిర్వహిస్తుంటే, జగన్ ఓటమి భయంతో స్వయంగా పులివెందులకు వచ్చి అశాంతిని సృష్టిస్తున్నారని ఆయన విమర్శించారు. బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాప్తాడు బాలికను పరామర్శిం చిన అనంతరం ఆయన మీడియాతో మాట్లా డుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

దెబ్బతిన్న 48 గంటల్లో విద్యుత్ పునరుద్ధరణ

- అర్ణబ్ తుఫాన్ సవాళ్లను దృష్టిలో పెట్టుకుని..
- మరింత సమర్థంగా సహాయక చర్యలు చేపట్టాలి
- విద్యుత్ శాఖ సన్నద్ధతపై సీఎం చంద్రబాబు సమీక్ష
- సాయం చేయాలని తమిళనాడు, కర్ణాటక సీఎంలకు ఫోన్



అమరావతి , నవంబర్ 01 (గ్లోబల్ వార్త) : మురసు తుఫాను ప్రభావం విద్యుత్తు శాఖపై ఏ స్థాయిలో ఉండనుంది.. దాన్ని ఎదుర్కొనేందుకు ఎలా సన్నద్ధం కావాలి అనే అంశాలపై సీఎం చంద్రబాబు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. దీనిపై విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఆ శాఖ స్పెషల్ చీఫ్‌సెక్రటరీ విజయానంద్, ఉన్నతాధికారులతో ఆదివారం ఆయన సమీక్ష నిర్వహించా రు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రభావిత జిల్లాలకు సిబ్బంది, సామగ్రిని ముందే తరలించాలని సూచించారు. అవసరమైతే తెలంగాణ, తమిళనాడు నుంచి అదనపు సిబ్బంది, యంత్రాలు, పరికరాలు తెప్పించాలని సూచించారు. ఇప్పటికే తెలంగాణ నుంచి 500 మంది సిబ్బంది వచ్చారని, అవసరమైన సిబ్బందిని, యంత్రాలు పంపేందుకు తమిళనాడు కూడా అంగీకరించిందని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సీఎంకి తెలిపారు. కాగా, విద్యుత్ వ్యవస్థ దెబ్బతిన్న 48 గంటల్లోనే సరఫరాను పునరుద్ధరించాలని సీఎం ఆదేశించారు. సోమవారం నుంచి ప్రతి 4-6 గంటలకు తుఫాను ప్రభావంపై బులిటెన్ విడుదల చేయాలన్నారు. కాగా, విద్యుత్ మౌలిక సదుపాయాలకు నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్ అధికారులను ఆదేశించారు. తుఫాన్ నేపథ్యంలో తమిళనాడు సీఎం విజయ్‌కు చంద్రబాబు ఫోన్ చేశారు. విద్యుత్ వ్యవస్థలు దెబ్బతినే ప్రమాదం ఉందని, వాటి పునరుద్ధరణకు తమిళనాడు ప్రభుత్వం సాయం అందించాలని కోరారు. దీనిపై విజయ్ సానుకూలంగా స్పందించారు. తప్పకుండా సిబ్బందిని, యంత్రాలను పంపుతామని హామీ ఇచ్చారు. అలాగే కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు.

ఏపీకి మరో తుపాను ముప్పు.. ఢిల్లీ పర్యటన రద్దు చేసుకున్న సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్‌ను మరో తుపాను గండం వెంటాడుతోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తుపానుగా మారింది. ఇది తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ విపత్కర పరిస్థితుల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రేపటి ఢిల్లీ పర్యటనను రద్దు చేసుకున్నారు. ఆయన ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించి, తుపానును ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై కీలక ఆదేశాలు జారీ చేశారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, నైరుతి బంగాళాఖాతంలో ఉన్న వాయుగుండం

6లో


6లో

ఇరాన్‌లో మరిన్ని లక్ష్యాలున్నాయ్

ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ , నవంబర్ 01 (గ్లోబల్ వార్త) : అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. ఇరాన్‌లో ఇంకా ఒకటి రెండు లక్ష్యాలను ఛేదించాల్సి ఉందని, ఆ పనిని కేవలం 10 నిమిషాల్లోనే పూర్తి చేయగలమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ సుప్రీం లీడర్ మోజ్తబా ఖమేనీ తీవ్రంగా స్పందించారు. ఎలాంటి దుందుడుకు చర్యకైనా తక్షణమే, భౌగోళిక పరిమితులు లేకుండా బదులిస్తామని హెచ్చరించారు. దీంతో పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. శనివారం ఫ్లోరిడాలోని తన నివాసంలో ట్రంప్ విలేకరుల తో మాట్లాడారు. "మేము వారి అణు సామర్థ్యా న్ని దెబ్బతీశాం. ఇంకా ఒకటి లేదా రెండు

మున్సిపల్ పోలింగ్ చాలావరకు ప్రశాంతం

నివేదికల తర్వాతే రీపోలింగ్‌పై నిర్ణయం : ఎస్ఈసీ పునేఠా



అమరావతి , నవంబర్ 01 (గ్లోబల్ వార్త) : రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్ స్వల్ప ఘటనలు మినహా చాలావరకు ప్రశాంతంగా ముగిసిందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) అనిల్ కుమార్ పునేఠా వెల్లడించారు. పల్నాడు, అనంతపురం జిల్లాల్లో కొన్ని హింసాత్మక ఘటనలు జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని, వాటిపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీల నుంచి నివేదికలు అందిన తర్వాత రీపోలింగ్‌పై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. మధ్యాహ్నం 3 గంటల వరకు రాష్ట్రవ్యాప్తంగా 48.03 శాతం పోలింగ్ నమోదైందని ఆయన తెలిపారు. ఆదివారం సాయంత్రం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పోలింగ్ సరళిని వివరించారు. పోలింగ్ ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షించామని, ఉదయం నుంచి శ్రీకాకుళం, పల్నాడు, కడప సహా పలు జిల్లాల నుంచి వివిధ పార్టీల ప్రతినిధులు వచ్చి ఫిర్యాదులు అందజేశారని పునేఠా తెలిపారు. "ఉదయం 13,500 కెమెరాల ద్వారా వెబ్ కాస్టింగ్ పర్యవేక్షించాం. ప్రత్యేకించి పల్నాడు, అనంతపురం జిల్లాల్లో హింసాత్మక ఘటనలు జరుగుతున్నాయని ఫిర్యాదులు అందాయి. లా అండ్ ఆర్డర్‌కు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని మూడు రోజుల క్రితమే కలెక్టర్లు, ఎస్పీలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. ప్రశాంత వాతావరణం ఉంటేనే ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకుంటారు" అని ఆయన అన్నారు. మీడియా సమావేశానికి ముందు తాను నంద్యాల, కడప, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అనంతపురం, కర్నూలు, అన్నమయ్య, శ్రీ సత్యసాయి జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించినట్లు చెప్పారు. చాలా జిల్లాల్లో ఎలాంటి హింస జరగలేదని కలెక్టర్లు

10న అర్ణబ్ తుఫాన్ పంట నష్టం తుది జాబితా

ఒక్కో రైతు 5 ఎకరాలకు ఇన్‌పుట్ సబ్సిడీకి అర్హత : వ్యవసాయశాఖ

అమరావతి , నవంబర్ 01 (గ్లోబల్ వార్త) : అర్ణబ్ తుఫాన్ పంట నష్టంపై అంచనాలను ఈ నెల 6వ తేదీ నాటికి పూర్తి చేయాలని వ్యవసాయశాఖ డైరెక్టర్ మనజీర్ జిలానీ క్షేత్రస్థా యి అధికారులను ఆదివారం ఆదేశించారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతుల జాబి తాలను సామాజిక తనిఖీలు, ఫిర్యాదుల పరిష్కా రం కోసం ఈ నెల 7, 8, 9 తేదీల్లో రైతుసేవా కేంద్రాల్లో ప్రదర్శించాలని సూచించారు. గ్రామ, మండల, డివిజన్ స్థాయి బృందాలతో ధ్రువీ కరించిన తర్వాత ఇన్‌పుట్ సబ్సిడీకి సంబం ధించిన ప్రతిపాదనలు, రైతుల వివరాలతో పాటు తుది జాబితాను జిల్లా కలెక్టర్ల ద్వారా ఈ నెల 10లోగా వ్యవసాయ శాఖ డైరెక్టరేట్‌కు సమర్పిం చాలన్నారు. కాగా, ఒక పంట కాలంలో పలుమార్లు నష్టం జరిగినా, ఒకే రైతు వేర్వేరు ప్రాంతాల్లో సాగు చేసినా.. మొత్తం నష్టం విస్తీర్ణం ఒక్కో రైతు రెండు హెక్టార్ల(5 ఎకరాలు)కు ఇన్‌పుట్ సబ్సిడీ పొందటానికి అర్హులని తెలిపారు.

పులివెందుల మున్సిపల్ ఎన్నికల్లో ఉద్రిక్తతలు

ఓటు వేయనన్న జగన్..రీపోలింగ్ జరిపితేనే ఓటు వేస్తానని స్పష్టీకరణ



అమరావతి , నవంబర్ 01 (గ్లోబల్ వార్త) : కడప జిల్లా పులివెందులలో ఆది వారం జరిగిన పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకు న్నాయి. వైసీపీ అధినేత జగన్ తన ఓటు హక్కును వినియో గించుకోకుండానే వెనుదిరి గారు. పులి వెందుల లో ఎన్ని కల ప్రక్రియ అప్రజా స్వామి కంగా మారిందని, అధికార టీడీపీ నేతలు యథేచ్ఛగా రిగ్గింగ్, దౌర్జన్యాల కు పాల్పడ్డారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. రీపోలిం గ్ నిర్వహిస్తేనే తాను ఓటు వేస్తానని స్పష్ట అక్కడ నెలకొన్న పరిస్థితులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "నేను ఓటు వేయను. ఒకవేళ నేను ఓటు వేస్తే అంతా సజావుగా సాగుతోందని, అంతా సవ్యంగా ఉందని ప్రజలు అనుకుంటారు. కానీ ఇక్కడ ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోంది. పులివెందులలో ఎన్నికలు రద్దు చేసి, రీపోలింగ్ పెడితేనే వచ్చి ఓటేస్తాను. రాష్ట్రంలో ఎలాంటి పరిస్థితులు ఉ న్నాయో ప్రజలకు తెలియాలి. ఇవాళ ఓటు పోతుంది.. రేపు మీ ఆస్తులే పోతాయి. ఎన్నికల సంఘం, ఎన్నికల అధికారులు చంద్రబాబు చేతిలో తోలుబొమ్మలు" అని ఆయన విమర్శించారు.

ప్రజాస్వామ్యంపై దాడి జరిగిందన్న జగన్

పులివెందుల నియోజకవర్గ పరిధిలోని దాదాపు 80 పోలింగ్ బూత్‌లకు గాను, 70కి పైగా బూత్‌లలోకి తమ పార్టీ ఏజెంట్లను టీడీపీ కార్యకర్తలు రానివ్వలేదని జగన్ ఆరోపించారు. తెల్లవారుజాము నుంచే టీడీపీ వర్గీయులు బూత్‌లను తమ ఆధీనంలోకి తీసుకున్నారని, ఓటర్లను అడ్డుకుని, ఓటరు స్లిప్పులు

APTEL/26/A2902


గ్లోబల్ వార్త
తెలుగు దినపత్రిక

సంపాదకీయం

ఆధునిక యుగపు ప్రాచీన కథకుడు

రాయడం మొదలుపెట్టిన కొత్తలో నాకో సమస్య ఎదురైంది: ఎలా రాయాలి? అంటే పేపర్ మీద చేత్తో రాయాలా? లేక కంప్యూటర్‌లో టైప్ చెయ్యాలా? ఆలోచనా ప్రవాహాన్ని అక్షరాల్లోకి మార్చి లిపిబద్ధం చేసే ఆ ప్రక్రియకి చేతిరాత సులువా? టైపింగ్ సులువా? -- ఇవన్నీ ఈరోజుకీ, అంటే మూడు నవలలు రాసి ప్రచురించిన తర్వాత కూడా, నాకు అప్పుడప్పుడూ వచ్చే ఆలోచనలు. పేపర్ వాడకం మన దేశంలో మొదలవడానికి ముందు, అందంగా కత్తిరించుకున్న తాటాకుల మీద రాసేవాళ్ళని మనకి తెలుసు. అప్పట్లో కావ్యాలూ, ప్రబంధాలూ కవులు తమ శిష్యులకి చెప్తుంటే, శిష్యులు ఆ వాగ్ధారని అంతే వేగంగా గంటంతో తాటాకుల మీద అక్షరాలుగా రాసేవాళ్ళు. మరి వాటికి కాపీలు తీయాలంటే? కొందరు నెత్తిన తాటాకుల పుస్తకాలు పట్టుకుని ఊర్లు తిరుగుతూ, ఇళ్లలో పాడైన పాత గ్రంథాలు ఏవైనా ఉంటే ప్రతులు రాసి పెడతాం అనేవాళ్ళంట. వాళ్ళని వ్రాయసకాళ్ళు అనేవాళ్లు ఇప్పుడు ఇవన్నీ ఎందుకు చెప్తున్నా అంటే, విశ్వనాథ సత్యనారాయణ గారు తన రచనలన్నీ ఎవరికో నెరేట్ చేస్తుంటే, వాళ్ళు రాసినవేనట. అంటే మన ప్రాచీన కవుల పద్ధతి అన్నమాట. కొంతకాలంగా విశ్వనాథ నవలలు వరసగా చదువుతున్నాను. వందా రెండువందల పేజీల నవలలే కాదు, 'వేయి పడగలు' లాంటి మహా ఉద్గ్రంథాలను మనసులో అక్షరీకరించి, నోటితో చెప్తుంటే ఎవరో రాసిపెట్టడం అనే ఆ ప్రాచీన ప్రక్రియ నేటి '+వఙ్' రచయితగా నాకు ఆశ్చర్యం కలిగించింది. ఆయన రచనలు చదువుతుంటే ఆయన ఆ తిక్కన, ఎర్రన, పోతన్న, పెద్దన్న పరంపరలోనివారే అనిపించింది. (ఆధునిక యుగపు ప్రాచీన కథకుడు). వర్తమానంలో విశ్వనాథ స్థానం ఏమిటి అన్నదానికి ఉదాహరణ, ఈమధ్య రచయిత్రి అపర్ణ తోట సంపాదకత్వంలో వచ్చిన 'అదే ప్రేమ' అనే క్వియర్ కథా సంకలనంలో మొదటి కథ ఆయన రాసిన 'భావనాసిద్ధి' కావడం. కథ మొదలుపెట్టడానికి ఒక ఎత్తుగడ కావాలి. పాఠకుడిని హుక్ చేసే ఒక ట్రిక్-- ఒక సంఘటన, ఒక వాక్యం, ఒక దృశ్యం, ఇలా ఏదైనా... విశ్వనాథ వారి నవలల్లో ఇప్పటిదాకా నేను చదివిన 'హ హ హు హు', 'మిహిరకులుడు', 'పులిమ్రుగ్గు', 'చెలియలికట్ట', 'బాణావతి' నవలల్లో అది క్లియర్‌గా కనిపిస్తుంది. లండన్ ట్రఫాల్గర్ స్క్వేర్‌లో రెక్కలుతెగి పడిన ఓ గంధర్వుడు కావొచ్చు; విద్య నేర్పిన గురువుగారితో తనలోని శాడిజమ్‌ను వివరించే రాకుమారుడు కావొచ్చు; ముందుకాళ్ళు పులివి, వెనకాళ్లు మనిషివి అయిన ఓ విచిత్ర జీవిని అన్వేషించడం కావచ్చు -- అన్నీ అద్భుతమైన ఎత్తుగడలు. (ఆయనకి ఇంగ్లీషు సినిమాలు చూసే అలవాటు ఉందని ఎవరో చెప్పారు. బహుశా, వాటి ప్రభావం కొంత ఉందేమో.) తెలుగు సాహిత్యం మీద ఆసక్తి ఉన్నవాళ్ళు కచ్చితంగా చదవాల్సిన రచన 'హ హ హు హు'. అది చదువున్నప్పుడు అక్కడక్కడా జోనథన్ స్విఫ్ట్ 'గలివర్ ట్రావెల్స్' గుర్తొచ్చింది. అలాగే ఇంగ్లీష్ ఏనిమేషన్ కామెడీ సిరీస్ 'బోజాక్ హార్స్‌మ్యాన్' కూడా గుర్తొచ్చింది. అందులో కూడా గుర్రం తలతో ఉండే ఒక మనిషి క్యారెక్టర్ ఉంటుంది. ఈ నవలలోనూ ఒకచోట ష్ణశీతీంవ ఎఅఅ అనే మాట వస్తుంది. కొంతకాలం క్రితం 'హ హ హు హు'ను వెల్చేరు నారాయణరావు ఇంగ్లీషులో అనువాదం చేశారు. దీని తర్వాత నేను చదివిన నవల 'మిహిరకులుడు'. ఇంత భీకర బీభత్స జుగుప్సాకరమైన కథని ఒక ఛాందస సనాతన సంప్రదాయవాది, ఊహించి రాశాడా అనే ఆలోచనతో ఆశ్చర్యపోతూ చదివాను. ఇప్పుడు మనం సినిమాల్లో ట్రెండ్ లాగా చూస్తున్న స్త్రశీతీఎ ఖఖ్ఱఅశీఅ ఎత్ఱిఎఱి లాంటి కథని ఆయన ఆ కాలంలోనే ఊహించి రాయడం, చదువుతూ ఆయన్ను నిందాస్తుతి చేస్తూనే ఉన్నాను. మధ్యమధ్య కొన్ని వాక్యాలు చాలా నచ్చాయి. ఉదాహరణకు, "మానవుని యొక్క మనస్సు పుండువంటిది. పుండు మానినట్లుండును. లోన పచ్చిగానే యుండును. నిమిషములో మరల పుండగును. లేదా లోన సలపరింత యుండును. అందుచేత క్రొత్తక్రూరకర్మ కలిగినపుడు వ్యాధి తిరుగ బెట్టినట్లుండును." విశ్వనాథ నేపాల రాజవంశ నవలలు, కాశ్మీర రాజవంశ నవలలు పేరుతో కొన్ని వరస నవలలు రాసారు. నేను చదివిన తర్వాతి నవల 'పులిమ్రుగ్గు' మగధ రాజవంశ నవలల్లోనిది. కానీ వీటికి ఆయన పురాణ వైరి గ్రంథమాల అని పేరు పెట్టారు. ఈ సిరీస్‌లో 12 నవలలు రాసారు. పురాణవైరి గ్రంథమాలలో, ఎనిమిదవ నవల 'పులిమ్రుగ్గు'. ఈ నవల చదివిన తర్వాత నాకు అనిపించింది ఏంటంటే వీటిని చారిత్రక నవలలుగా అస్సలు పరిగణించకూడదు. చారిత్రక వ్యక్తుల పేర్లు పెట్టి తనకి నచ్చిన కథ రాసుకున్నారాయన. అచ్చంగా మధిర సుబ్బన్న దీక్షితులు కాశీమజిలీ కథల్లాగే. వాటిని ఎలా చదువుతామో, వీటిని కూడా అలాగే చదవాలి. ఈ కథలో నాకు బాగా నచ్చింది. ఆయన ఊహాశక్తి. అలాగే మనిషిలో ఉండే అనేక వికారాలు, విపరీతాలు, వాసనలు ఆయన పైపైనే అయినా ముట్టుకునే ప్రయత్నం చేశారు. మనిషికి ఉండే అనేక వికారాలలో ఖఅఅఎఱిశ్రీ టవ్ఱఅంష్ట్ర ఒకటి. దానిని ఈ నవలలో ప్రధానాంశంగా తీసుకోవడం, కథని ఒక థ్రిల్లర్ లాగా నడిపించడం ఈ నవల ప్రత్యేకత. ఇక ఆయన మార్కు ధర్మాధర్మ వ్యాఖ్యానాలు, విశ్లేషణలు... కొంచెం ఓపిగ్గా భరించాలి. తర్వాత చదివింది 'చెలియలికట్ట'. చలం 'మైదానం' నవలకు కౌంటర్‌గా విశ్వనాథ ఈ నవల రాసారట. స్త్రీ పురుషులు స్వేచ్ఛగా ఏ అడ్డూ అదుపూ లేకుండా జీవితాన్ని మైదానంలా అనుభవించాలి అని చలం రాస్తే, ఎగసిపడే సముద్రానికి కూడా చెలియలికట్ట ఉండాలని లేకపోతే ప్రళయం అయి ముంచెత్తుతుందని పెద్దాయన ఉద్దేశమట. ఈ నవల 1935లో రాసారు. 'మైదానం' అంతకుముందే వచ్చి ఉండాలి. చదువుతుంటే, నాకు 'మైదానం' కన్నా ఈ కథనమే (ఖుతీతీఖ్ఱఅశీఅ) ఎక్కువ నచ్చింది. మధ్య మధ్య ఆయన కొన్ని వాదనలు చదవడానికి బాగున్నాయి. ఉదాహరణకి: "లోకములో జనులెక్కువ మంది మూఢులు. ఆవేశము కొలది పరుల అనుభవము తమదిగా స్వీకరింతురు. ఆవేశము లేకుండ పూర్వుల అనుభవము సంప్రదాయమను పేర స్వీకరించుట తప్పును, తోడి వాని అనుభవము నావేశముతో క్రొత్తయని స్వీకరించుట ఒప్పునుసగునో!" మరొకటి: "జీవితము వర్తకము వంటిది. ప్రతిదినము లాభనష్టములు చూచుకొనినచో తెలియదు. ఒక్కొక్కప్పుడు ఏ సంవత్సరమున కా సంవత్సరము లెక్కచూచినను లుగస్తాను కనిపించవచ్చును. పదియేండ్ల మొత్తముమీద నెంత పెట్టుబడి పెట్టితిమో, యెంత తిరిగి వచ్చినదో, యెంత సరుకు మిగిలినదో చూచుకొని లాభనష్టములు తేల్చుకొన వలయును." ఈ నవల చదువుతున్నంతసేపూ నాకు శరత్, ఠాగూర్ గుర్తొచ్చారు. కొన్ని పంటికిందరాళ్లలా తగిలిన మాటలు కూడా ఉన్నాయి: రంగ-- మనమిరువురము బ్రాహ్మణులము. మన సంతానము బ్రాహ్మణులగుదురు. రత్నా-- బంగినపల్లి చెట్టున కాయ కాచును. ఆ కాయలో పురుగు పడినచో దానిని సేవింపరు. వర్ణము వర్ణత్వమాత్ర విశిష్టమై యేమి శోభించును? దానియందు స్వచ్ఛత్వము కూడ నుండవలయును. ఆడామగా అన్న గీతలే చెరిగిపోతున్న ఈ కాలంలో గురించి రాసిన ఈ నవలని ఎలా చూడాలి?

తన రచనలు భవిష్యత్ తరాల వాళ్ళు చదవకుండా గ్రాంథికంలో రాసి ఆయనే జాగ్రత్తపడ్డాడు. వాటిని సులభ వ్యవహారికంలోకి మార్చే ప్రయత్నం వారి వారసులు చేస్తారనైతే అనుకోవడం లేదు.'



ఎడిటర్ : దొండ్లవాగు భవ్య

ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి బలం

- ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగం ప్రతి ఒక్కరి బాధ్యత
- కూటమి ప్రభుత్వంపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉంది: ఎమ్మెల్యే



వినుకొండ , నవంబర్ 01 (గ్లోబల్ వార్త): వినుకొండ పురపాలక సంఘ ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆదివారం 8వ వార్డు పరిధిలోని పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. పురపాలక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ప్రజల మద్దతు లభిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కుకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ప్రతి ఓటు ప్రజాస్వామ్య బలోపేతానికి దోహదపడుతుందని తెలిపారు. ప్రజలు తమ ఓటు హక్కును వృథా చేయకుండా, బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సూచించారు.

సంకల్పం ముందు వైకల్యం చిన్నబోయింది


- ముమ్మిడివరంలో ఓటు హక్కు వినియోగించుకున్న మహిళ
- ప్రజాస్వామ్యంపై బాధ్యతను చాటిన వైనం.. పలువురికి స్ఫూర్తి



ముమ్మిడివరం , అంబేద్కర్ కోనసీమ జిల్లా , నవంబర్ 01 (గ్లోబల్ వార్త): శారీరక వైకల్యం తన ఓటు హక్కు వినియోగానికి అడ్డంకి కాదని ఓ దివ్యాంగురాలు నిరూపించారు. ముమ్మిడివరం నగర పంచాయతీ ఎన్నికల సందర్భంగా శారీరక ఇబ్బందులను అధిగమించి పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఆమె తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటుకు ఎంతో విలువ ఉంటుందని చాటిచెప్పిన ఆమె, తనకు ఎదురైన శారీరక పరిమితులను పక్కనపెట్టి ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములయ్యారు. ఓటు వేయాలన్న ఆమె సంకల్పం అక్కడున్న పలువురిని ఆకటుకుంది. ఓటు హక్కు కేవలం హక్కు మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత కూడా అని ఆమె తన చర్యతో నందేశమిచ్చారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా అర్హులైన ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు చేరుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలనే స్ఫూర్తిని చాటారు. ముమ్మిడివరంలో ఆమె చూపిన చొరవ ప్రజాస్వామ్య ఎన్నికల్లో పౌరుల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో మరోసారి గుర్తుచేసింది.

బ్యాలెట్‌లో గుర్తుల గందరగోళం

- బ్యాలెట్ పేపర్‌లో గుర్తులు తారుమారు.. 55వ డివిజన్‌లో నిలిచిన పోలింగ్
- వైసీపీ, కాంగ్రెస్ అభ్యర్థుల పేర్ల ఎదురుగా మారిన ఎన్నికల గుర్తులు
- రిటర్నింగ్ అధికారికి వైసీపీ అభ్యర్థి ఫిర్యాదు



విజయవాడ , నవంబర్ 01 (గ్లోబల్ వార్త): మున్సిపల్ ఎన్నికల పోలింగ్ వేళ విజయవాడ నగరంలోని 55వ డివిజన్‌లో బ్యాలెట్ పేపర్‌లో ఎన్నికల గుర్తులు తారుమారు కావడం కలకలం రేపింది. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ఓల్డ్ రాజరాజేశ్వరిపేటలో ఈ ఘటన చోటుచేసుకుంది. బ్యాలెట్ పేపర్‌లో అభ్యర్థుల పేర్లకు ఎదురుగా వేరే పార్టీల గుర్తులు ముద్రించడంతో అధికారులు పోలింగ్ ప్రక్రియను నిలిపివేశారు. వివరాల్లోకి వెళితే.. 55వ డివిజన్‌లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి షేక్ హసన్ బాషా పేరుకు ఎదురుగా కాంగ్రెస్ పార్టీ గుర్తు అయిన హస్తం ముద్రించారు. అదేవిధంగా కాంగ్రెస్ అభ్యర్థి షరీఫ్ షేక్ పేరుకు ఎదురుగా వైఎస్సార్‌సీపీ గుర్తు అయిన ఫ్యాన్ ముద్రించారు. బ్యాలెట్ పేపర్‌లో జరిగిన ఈ పొరపాటును గుర్తించిన వైఎస్సార్‌సీపీ అభ్యర్థి షేక్ హసన్ బాషా రిటర్నింగ్ అధికారి చక్రవర్తికి ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన అధికారులు 55వ డివిజన్‌లో పోలింగ్‌ను నిలిపివేశారు. ఎన్నికల సమయంలో బ్యాలెట్ పేపర్‌లో గుర్తులు తారుమారు కావడంతో ఓటర్లలో గందరగోళం నెలకొంది. ఈ సమస్యను అధికారులు ఎలా పరిష్కరిస్తారన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.

జ్ఞానేశ్ జైలుకే! : రాహుల్

ఒకటి తరువాయి

అమిత్ షా కూడా చట్టపరమైన చర్యలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించింది. జ్ఞానేశ్‌కు ఉద్వాసన పలికే వరకు తమ పోరు ఆగదని స్పష్టం చేసింది. 'ఓట్ బచావో, దేశ్ బచావో' పేరిట ఆదివారం ఇండి కూటమి ఢిల్లీలో మెగా ర్యాలీ, రాంలీలా మైదానంలో సభ నిర్వహించింది. ఇండి కూటమి నేతలంతా ఇందులో పాల్గొని బీజేపీ ఓట్ల చోరీపై తీవ్రస్థాయిలో గళమెత్తారు. ఆదివారం మధ్యాహ్నం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసం నుంచి ప్రతిపక్ష నేతలు మింటో రోడ్, కన్నాట్ ప్లేస్ జంక్షన్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలోని రాంలీలా మైదానం వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రతిపక్ష నేతలంతా ఒకే ఓపెన్ టాప్ వాహనంలో ప్రయాణించారు. దేశం నలుమూలల నుంచి కాంగ్రెస్‌తోపాటు ప్రతిపక్షాల నేతలు, కార్యకర్తలు, యువజన, విద్యార్థి సంఘాల ప్రతినిధులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. 'ఓటు దొంగలు గద్దె దిగాలి. ఓటును కాపాడండి.. దేశాన్ని రక్షించండి' అంటూ నినాదాలు చేశారు.

బిన్నారి బికిత్సలో కీలక ముందడుగు

- రాప్తాడు విద్యార్థినికి విజయవంతంగా శస్త్రచికిత్సలు
- ప్రమాదం నుంచి కోలుకుంటున్న చిన్నారి.. పీఐసీయూకు తరలింపు
- వైద్య బృందానికి మంత్రి నారా లోకేశ్ అభినందనలు
- బెంగళూరు మణిపాల్ ఆసుపత్రికి వెళ్లి బాలికను పరామర్శించనున్న మంత్రి



అమరావతి , నవంబర్ 01 (గ్లోబల్ వార్త) : రాప్తాడు హైస్కూలులో జరిగిన దాడిలో తీవ్రంగా గాయపడి బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినికి నిర్వహించిన శస్త్రచికిత్సలన్నీ విజయవంతంగా పూర్తయ్యాయని వైద్యులు వెల్లడించినట్లు రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ప్రస్తుతం బాలికను పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (పీఐసీయూ)కు తరలించి, వైద్యుల నిరంతర పర్యవేక్షణలో ఉంచినట్లు పేర్కొన్నారు. బాలిక త్వరగా కోలుకోవాలని ప్రతి ఒక్కరూ చేసిన ప్రార్థనలు ఫలించాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. చికిత్సలో కీలకమైన దశ విజయవంతంగా పూర్తికావడం ఎంతో ఊరటనిచ్చిందని తెలిపారు. చిన్నారికి అత్యుత్తమ వైద్యం అందించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న వైద్య బృందానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. విద్యార్థిని త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని తిరిగి చిరునవ్వులు చిందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆదివారం ఎక్స్ వేదికగా వెల్లడించారు. మరోవైపు, చికిత్స పొందుతున్న విద్యార్థినిని పరామర్శించేందుకు మంత్రి నారా లోకేశ్ ఆదివారం బెంగళూరుకు వెళ్లనున్నారు. మధ్యాహ్నం 2.30 గంటలకు ఓల్డ్ హెచ్ఏఎల్ ఎయిర్‌పోర్ట్ రోడ్డులోని మణిపాల్ ఆసుపత్రికి చేరుకుని బాలిక ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోనున్నారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడి విద్యార్థినికి అందిస్తున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకోనున్నారు. చిన్నారికి మెరుగైన వైద్యం అందించి, త్వరగా కోలుకునేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని వైద్యులను కోరనున్నారు. అనంతరం బాలిక కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పనున్నారు. విద్యార్థినికి శస్త్రచికిత్సలు విజయవంతం కావడంతో కుటుంబ సభ్యులతో పాటు బాలిక త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్న వారిలోనూ ఆశలు చిగురించాయి.

ఓటు వేయండి..రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కండి

- ప్రజాస్వామ్య పండుగలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- అర్హులైన వారంతా ఓటు హక్కును వినియోగించుకోవాలి
- విజయవాడలో ప్రశాంతంగా పోలింగ్ కొనసాగుతోంది: ఎంపీ



విజయవాడ , నవంబర్ 01 (గ్లోబల్ వార్త) : రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ఆదివారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైంది. ఈ సందర్భంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పిలుపునిచ్చారు. విజయవాడలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోందని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ఉదయం 7 గంటల నుంచి విజయవాడలో పోలింగ్ ప్రశాంతంగా జరుగుతోందని తెలిపారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎన్నికల అధికారులు పటిష్టమైన ఏర్పాట్లు చేశారని పేర్కొన్నారు. ముఖ్యంగా వృద్ధ ఓటర్ల సౌకర్యార్థం పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేకంగా వీల్‌చైర్లను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని, ఈలోపు అర్హులైన ఓటర్లందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉదయం నుంచే వృద్ధులు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయడం సంతోషకరమని అన్నారు. యువత కూడా ఎన్నికల ప్రక్రియలో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రజాస్వామ్య బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో నమోదైన ఓటింగ్ శాతానికి సమానంగా ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లోనూ పోలింగ్ నమోదవుతుందని ఆశిస్తున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి ఓటు కీలకమని, ఓటర్లు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కృత్రిమ పన్నీర్‌పై ఏపీ ప్రభుత్వం కొరడా

- రాష్ట్రంలో ఏడాది పాటు తయారీ, విక్రయాలపై నిషేధం
- నిల్వ, రవాణా, వినియోగంపైనా ఆంక్షలు
- ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా కీలక నిర్ణయం



అమరావతి , నవంబర్ 01 (గ్లోబల్ వార్త): ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కృత్రిమ పన్నీర్ తయారీ, విక్రయాలపై ఏడాది పాటు నిషేధం విధించింది. కృత్రిమ పన్నీర్‌ను తయారు చేయడం, విక్రయించడం మాత్రమే కాకుండా నిల్వ చేయడం, రవాణా చేయడం, వినియోగించడంపైనా ఆంక్షలు విధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆహార భద్రతాశాఖ కమిషనర్ వీరపాండియన్ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలోని పలు హోటళ్లు, రెస్టారెంట్లలో పన్నీర్ పేరుతో నాణ్యత లేని కృత్రిమ ఉత్పత్తులను వినియోగిస్తున్నట్లు ఆహార భద్రతాశాఖ అధికారుల పరిశీలనలో గుర్తించినట్లు సమాచారం. ముఖ్యంగా అసలైన పాల ఉత్పత్తులతో తయారైన పన్నీర్‌కు బదులుగా కృత్రిమ చీజ్, ఇతర ప్రత్యామ్నాయ పదార్థాలను వినియోగిస్తున్నారనే అనుమానాలతో అధికారులు తనిఖీలు చేపట్టారు. వినియోగదారులకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలనే ఉద్దేశంతో ఆహార భద్రతాశాఖ ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించింది. పన్నీర్ పేరుతో విక్రయిస్తున్న ఉత్పత్తుల నాణ్యత, తయారీ విధానం, వాటిలో ఉపయోగిస్తున్న పదార్థాలపై ఆరా తీసింది. ఈ పరిణామాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కృత్రిమ పన్నీర్‌పై ఏడాది పాటు నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకుంది. తయారీ కేంద్రాల నుంచి విక్రయ కేంద్రాల వరకు కృత్రిమ పన్నీర్‌కు సంబంధించిన కార్యకలాపాలన్నింటినీ ఈ నిషేధం పరిధిలోకి తీసుకొచ్చింది. నిల్వ, రవాణా, వినియోగంపైనా ఆంక్షలు వర్తించనున్నాయి. పన్నీర్ కొనుగోలు చేసే సమయంలో వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని ఆహార భద్రతాశాఖ సూచించింది. నాణ్యతా ప్రమాణాలు లేని ఆహార పదార్థాలు విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరింది. హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులు కూడా ఆహార భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేసింది. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే ఆహార కల్తీని అరికట్టేందుకు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ప్రాధాన్యత సంతరించుకుంది. నిషేధం అమలు తీరుపై ఆహార భద్రతాశాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాల్సి ఉంది.

అలయన్స్ ఆధ్వర్యంలో పటేల్ 151వ జయంతి వేడుకలు



కాకినాడ , నవంబర్ 01 (గ్లోబల్ వార్త): అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ ఆధ్వర్యంలో భారతదేశ ఉక్కు మనిషి, దేశ తొలి ఉప ప్రధాని, హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి వేడుకలను కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు యాళ్ళ రత్నారావు, క్లబ్ వ్యవస్థాపకులు దిలీప్ కుమార్ సధనాని పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం క్లబ్ సభ్యులు పటేల్ విగ్రహంపై పుష్పాలు సమర్పించి ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు యాళ్ళ రత్నారావు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యత, సమగ్రత కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం అనేక సంస్థానా లను భారతదేశంలో విలీనం చేసి, దేశ సమైక్యతకు బలమైన పునాదులు వేసిన మహనీయుడని కొనియాడారు. ఆయన ఆదర్శాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. క్లబ్ వ్యవస్థాపకులు దిలీప్ కుమార్ సధనాని మాట్లాడుతూ సర్దార్ పటేల్ జీవితం దేశభక్తికి, ధైర్యానికి, దృఢ సంకల్పానికి ప్రతీక అని తెలిపారు. దేశ ప్రజలందరిలో జాతీయ సమైక్యతా భావాన్ని పెంపొందించడం, పటేల్ ఆశయాలను భావితరాలకు అందించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఇలాంటి జయంతి కార్యక్రమాల ద్వారా మహనీయుల త్యాగాలను, సేవలను ప్రజలకు గుర్తు చేయడం ఎంతో అవసరమని అన్నారు.

అమర వీరులకు ఘన నివాళి.. పోలీసుల కొవ్వొత్తుల ర్యాలీ



రంపచోడవరం , నవంబర్ 01 (గ్లోబల్ వార్త): ఏక్తా దివాస్, పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా, పోలవరం జిల్లా పోలీసులు విద్యార్థులతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. రాత్రి పోలవరం జిల్లా ఎస్పీ చక్రవర్తి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. అంబేద్కర్ సెంటర్ నుండి రంపచోడవరం పోలీస్ స్టేషన్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. దేశం కోసం ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు నివాళులర్పించడంతో పాటు, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ ర్యాలీ నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, యువకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ-జీవీ అంతర్ కళాశాల చెస్ పోటీల్లో వీఐఐటీ విద్యార్థుల విజయం



విశాఖపట్నం , నవంబర్ 01 (గ్లోబల్ వార్త): విశాఖపట్నందువ్వాడలోని విజ్ఞాన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (అటానమస్) విద్యార్థులు చెస్ క్రీడలో ప్రతిభ కనబరిచి జేఎన్‌టీయూ-జీవీ అంతర్ కళాశాల చెస్ పోటీల్లో విజేతలుగా నిలిచి కళాశాలకు గుర్తింపు తీసుకువచ్చారు. ఈ పోటీల్లో ఐదుగురు విద్యార్థులు విజేతలుగా నిలిచారు. వారిలో బీటెక్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నాలుగో సంవత్సరం విద్యార్థి పి.కిరణ్ గణేష్,ఎంటెక్ వీఎల్ఎస్ఐ అండ్ ఎంబెడెడ్ సిస్టమ్స్ విద్యార్థి పి. రాకేష్, బీటెక్ సీఎస్ఈ--సైబర్ సెక్యూరిటీ మొదటి సంవత్సరం విద్యార్థి పి.ఎస్.ఎస్.ఎస్. కౌశిక్, బీటెక్ సివిల్ ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థి కె. మోక్షగ్న, బీటెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ రెండో సంవత్సరం విద్యార్థి బి.ఎన్. సూర్య ఉన్నారు. ఈ విజయంతో పాటు, పి.ఎస్.ఎస్.ఎస్. కౌశిక్, కె. మోక్షగ్నలు జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ గురజాడ, విజయనగరం (జేఎన్‌టీయూ-జీవీ) చెస్ జట్టుకు ఎంపికయ్యారు. వీరు దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయ చెస్ పోటీల్లో జేఎన్‌టీయూ-జీవీ తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ పోటీలు 2026 డిసెంబర్ 2 నుంచి 5వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్‌లోని నూరంపాలెంలో ఉన్న ఆదిత్య యూనివర్సిటీలో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. సుధాకర్, రెక్టార్ డాక్టర్ వి. మధుసూధన రావు విద్యార్థులను అభినందించారు. చెస్ క్రీడలో వారు కనబరిచిన ప్రతిభ, అంకితభావం, ఏకాగ్రత, పోటీతత్వాన్ని ప్రశంసించారు.

రాబోయే దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయ పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి విశ్వవిద్యాలయానికి, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిం చారు. వీఐఐటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ బృందం ఇన్‌చార్జి డాక్టర్ పి.ఎస్.వి. రమణ, చి. రాంబాబు, డాక్టర్ జె. ప్రశాంత్, జి. వంశీకృష్ణ, జె. దుర్గ విద్యార్థులను అభినం దించారు. వారి కృషి, సాధనను ప్రశంసిస్తూ, రాబోయే పోటీల్లో మరింత మెరుగైన ప్రదర్శన కనబరచాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు విద్యతోపాటు క్రీడల్లోనూ ప్రోత్సాహం అందిస్తూ, వారిలో ఏకాగ్రత, క్రమశిక్షణ, వ్యూహాత్మక ఆలోచనా నైపుణ్యాలను పెంపొందిం చేందుకు వీఐఐటీ నిరంతరం కృషి చేస్తోంది.

జోష్'గా జానపద నృత్య ప్రదర్శనలు



విశాఖపట్నం , నవంబర్ 01 (గ్లోబల్ వార్త): న్యూడిల్లీలో బాలభవన్ సొసైటీ ఆఫ్ ఇండియా నిర్వహించిన జాతీయ సమైక్యత, సాంస్కృతి కోత్సవంలో వి.సి. ఎస్.పి. బాల భవన్ (విశాఖ జిల్లా) తరుపున పాల్గొన్న కళాకారులు ప్రదర్శించిన బహుభాషా నృత్యాలు ఆద్యాంతం ఆకట్టుకున్నాయి. అంతర్జాతీయ కొరియోగ్రాఫర్, సీనియర్ జర్నలిస్ట్.ఆర్. నాగరాజ్ పట్నాయక్ కొరియోగ్రఫీలో పి. నిత్య ఐశ్వర్య హాసిని, సిరియాల యామిని, బీజపు గీతిక, కె.హిమ ప్రియాంక యాదవ్ ప్రదర్శించిన 'బిహు'(అస్సాం జానపద)నృత్యం, చూడరా ఆకాశం సందేశాత్మక నృత్యం, సంబలపురి(ఒడిస్సా జనపద) నృత్యం జాతీయ స్థాయి కళాకారులు, నిర్వాహకుల ప్రశంసలు అందుకున్నాయి. శనివారం బాలభవన్ సొసైటీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ ముకేష్ గుప్తా విశాఖ జిల్లా నుంచి హాజరై చక్కని హావభావాలతో ప్రదర్శనలిచ్చిన యువ కళాకారులను, కొరియో గ్రాఫర్ నాగరాజ్ పట్నాయక్ ను అభినందించారు.. ఈ ఉత్సవాళ్ళో దేశావ్యాప్తంగా వున్న ప్రతిభావంతులైన యువ కళాకారులు సుమారు 250 మంది వరకు పాల్గున్నారు. సోమవారంతో ఈ నాలుగు రోజుల ఉత్సవం ముగుస్తుందని టీమ్ లీడర్ ఐశ్వర్య హాసిని పేర్కున్నారు

కౌంటింగ్ ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహించాలి



విశాఖపట్నం , నవంబర్ 01 (గ్లోబల్ వార్త): జీవీఎంసీ రెండవ సాధారణ ఎన్నికల్లో పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలను ఎన్నికల నియమ నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని జీవీఎంసీ కమిషనర్, అదనపు ఎన్నికల అధికారి కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించారు.శనివారం ఆంధ్ర విశ్వవిద్యాలయం నార్త్ క్యాంపస్‌లో జీవీఎంసీ, వీఎంఆర్డీఏ ఉన్నతాధికారులు, జోనల్ కమిషనర్లు, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ తదితర విభాగాల అధికారులకు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలపై శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎన్నికల విధుల నిర్వహణలో చేపట్టాల్సిన కార్యాచరణ, అనుసరించాల్సిన విధివిధానాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నవంబర్ 1వ తేదీన జీవీఎంసీ పరిధిలోని పది జోన్లలో 120 వార్డులకు పోలింగ్ నిర్వహించనున్న నేపథ్యంలో ప్రతి అధికారి, సిబ్బంది తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. పోలింగ్ ప్రారంభానికి ముందే అన్ని కేంద్రాల్లో ఎన్నికల సామగ్రి, బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు, ఇతర ఏర్పాట్లను పరిశీలించాలని ఆదేశించారు.మేయర్ ఎన్నికకు పింక్ రంగు బ్యాలెట్ పేపర్, వార్డు సభ్యుల ఎన్నికకు తెలుపు రంగు బ్యాలెట్ పేపర్ వినియోగిస్తున్నందున ఓటర్లకు ఓటు వేసే విధానంపై స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేస్తూ, వృద్ధులు, దివ్యాంగ ఓటర్లకు అవసరమైన సహకారం అందించాలని తెలిపారు.“ కౌంటింగ్ ప్రక్రియలో అప్రమత్తత అవసరం” కౌంటింగ్ ప్రక్రియలో ప్రతి దశను ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నిర్వహించాలని కమిషనర్ సూచించారు. బ్యాలెట్ బాక్సుల స్వీకరణ, భద్రత, సీల్స్ పరిశీలన, బ్యాలెట్ పేపర్ల క్రమబద్ధీకరణ, ఓట్ల లెక్కింపు తదితర ప్రక్రియల్లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి రౌండ్ ఓట్ల లెక్కింపు వివరాలను సక్రమంగా నమోదు చేసి, ధ్రువీకరణ అనంతరమే తదుపరి ప్రక్రియ చేపట్టాలని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని, అభ్యర్థుల ఏజెంట్ల సందేహాలు, అభ్యంతరాలను ఎన్నికల నిబంధనల ప్రకారం పరిష్కరించాలని సూచించారు. ఫలితాల ప్రకటన వరకు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.జీవీఎంసీ, వీఎంఆర్డీఏ, పోలీస్, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ తదితర విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ సూచించారు. పోలింగ్, కౌంటింగ్ కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు, పారిశుధ్యం, భద్రత, ఇతర మౌలిక సదుపాయాలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి అధికారి, సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, జీవీఎంసీ ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, పూర్తి పారదర్శకతతో నిర్వహించేందుకు సమష్టిగా కృషి చేయాలని కమిషనర్ కేతన్ గార్గ్ సూచించారు.

అభివృద్ధి కొనసాగాలంటే స్థానిక సంస్థల్లో కూటమి

అభ్యర్థుల గెలుపు తప్పనిసరి : ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

అత్రేయపురం , నవంబర్ 01 (గ్లోబల్ వార్త): రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగాలంటే స్థానిక సంస్థల్లో కూటమి అభ్యర్థుల గెలుపు తప్పనిసరి అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.ఆత్రేయపురం మండలంలో వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని, అనంతరం జడ్పిటిసి అభ్యర్థి గూడపాటి శ్రీనివాస్, ఎంపీటీసీ అభ్యర్థుల తరపున కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్, భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిసి గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలను కూటమి ఇచ్చిందని ఒక్కొక్క హామీని నెరవేర్చుకుంటూ చెప్పాం... చేస్తున్నాం...చేస్తూనే ఉంటాం...అని జరుగుతున్న అభివృద్ధిని నినదించారు. జగన్మోహన్ రెడ్డి 2019 ముందు ఒక్క ఛాన్స్ ప్లీజ్ అంటూ రోడ్డు మీద వెళ్తున్నాడు కదా అని ప్రజలు ఒక్క ఛాన్స్ ఇచ్చారని అయితే తన పాలనను కూల్చివేతలతో మొదలుపెట్టి, ఆరాచకాలతో కొనసాగించి, ఆర్థిక విధ్వంసంతో ముగించాడని దుయ్యబట్టారు. జగన్ చేసిన దుర్మార్గాలకు ప్రజలు విసుగుచెంది ఎన్డీఏ కూటమికి రాష్ట్రంలో 164 సీట్లతో అధికారం కట్టబెట్టారని గుర్తు చేశారు. నవరత్నాలు నవ మోసాలుగా జగన్ పాలన సాగిందన్నారు. రైతు భరోసా 20 వేలు జమ చేస్తానని చెప్పి జగన్ కేవలం రాష్ట్రం వాటాగా రూ.7500 మాత్రమే జమ చేసి రైతుల్ని మోసం చేశాడని గుర్తు చేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక చెప్పింది చెప్పినట్లుగా ఏడాదికి రూ.20వేలు రైతుల ఖాతాలో జమ చేస్తున్నామని తెలిపారు. శుక్రవారం ప్రతి అన్నదాత ఖాతాలో పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ కింద రూ.7 వేలు జమ చేయడం జరిగిందన్నారు. ఆత్రేయపురం మండలం అభివృద్ధికి గత రెండున్నర సంవత్సరాలలో అనేక కార్యక్రమాలు చేపట్టమన్నారు. లొల్ల లాకుల పునర్నిర్మాణానికి నిధులు సాధించామన్నారు. కోనసీమ తిరుమల వాడపల్లి అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నామన్నారు. వసంత వాడ వద్ద అమర జీవి జలధార పథకం కింద వాటర్ హెడ్ నిర్మాణం జరుగుతుందన్నారు. గ్రామ గ్రామాన సిమెంట్ రోడ్లు, విలేజ్ హెల్త్ క్లినిక్లు, డ్రైనేజీల నిర్మాణం జరిగిందన్నారు. ఈ రెండున్నర ఏళ్ల లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామన్నారు. కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్, స్థానిక సంస్థల్లో జడ్పిటిసి ఎంపిటిసి ల్లో కూటమి అభ్యర్థులు గెలుపు ద్వారా ట్రిపుల్ ఇంజిన్ సర్కార్ రాష్ట్రంలో నడవాలన్నారు. మండలంలోని ప్రతి ఎంపీటీసీ స్థానం, జడ్పిటిసి స్థానంలో కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

కిడ్నీ వ్యాధుల నివారణకు వైద్యులు సూచనలు ప్రతిపాదించండి : ఎంపీ ఉదయ్ శ్రీనివాస్



కాకినాడ , నవంబర్ 01 (గ్లోబల్ వార్త): కిడ్నీ వ్యాధి నివారణ చర్యలకు నెఫ్రాలజీ వైద్యులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పార్లమెంట్ సభ్యులు ఉదయ్ శ్రీనివాస్ కోరారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ నెఫ్రాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో 9వ వార్షిక సదస్సు స్థానిక రంగరాయ మెడికల్ కాలేజీలో ఘనంగా నిర్వహించారు.తొలుత ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి రాష్ట్ర సదస్సును లాంఛనంగా ప్రారంభిం చారు. అనంతరం వైద్యుల ఉద్దేశించి మాట్లాడుతూ కిడ్నీ వ్యాధి నివారణకు ప్రభుత్వం తీసుకోవలసిన కార్యక్రమాల వట్ల సూచనలు అందించాల్సిందిగా ఆయన కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ వ్యాధి నివారణకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించడంలో నెఫ్రాలజీ వైద్యులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిందిగా కోరారు. ఇటువంటి సదస్సులద్వారా ప్రజా అవసరాలకు అవసరమైన వైద్య సేవలు అందించేందుకు కావలసిన ప్రణాళికను ప్రభుత్వానికి సూచించాల్సిందిగా కోరారు. వైద్యరంగం పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని అందుకు అవసరమైన నిధుల విడుదల కూడా నిరంతరం కొనసాగే విధంగా చర్యలు తీసుకుంటూ ఉందని చెప్పారు. జిల్లా వైద్య శాఖ అధికార్లు,జిల్లా ఆసుపత్రులు మరియు నెఫ్రాలజీ వైద్యులు అందరూ క్షేత్రస్థాయిలో ప్రజలకు అవసరమైన వైద్య సేవలు సకాలంలో ఏ విధంగా అందించాలో సూచనలను అందించాల్సిందిగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. ప్రతి 28 కిలోమీటర్లకు ఒక డయాలసిస్ సెంటరు ఏర్పాటు చేయడమే కాక జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో ఉందని చెప్పారు. సామాన్య రోగులకు అత్యాధునిక వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేస్తోందని ఎంపీ గుర్తు చేశారు.అందుకు అవసరమైన పలు కార్యక్రమాలను చేపడుతోందని ఆయన అన్నారు.మారుమూల ప్రాంతానికి కూడా వైద్య సేవలను సకాలంలో అందించే విధంగా వైద్య అధికారులు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని వారికి మీ వంటి వైద్యుల సూచనలు సహకారము ఎంతో అవసరమని ఎంపీ కోరారు.ఏ ఐ టెక్నాలజీ ద్వారా ఖచ్చితమైన సమాచారాన్ని అందించేందుకు నెఫ్రాలజీ వైద్యులు చేపడుతున్న పరిశోధనలు, వాటి ప్రయోజనాలను ప్రజలకు చేరే విధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాల్సిందిగా ఎంపీ సూచించారు. ఇటువంటి సదస్సులో పలువురు వైద్యులు ఈ వ్యాధి నివారణ పైన మరియు చికిత్స వంటి అంశాలలో పి పి టి ల ద్వారా అందించే అంశాలను డాక్యుమెంటేషన్ చేసి యువ వైద్యులకు అందించే గురుతర బాధ్యతను సదస్సు నిర్వాహకులు తీసుకోవాల్సిందిగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ సూచన చేశారు.నెఫ్రాలజీ వైద్యరంగంలో గత నాలుగు సార్లుగా విశేష సేవలు అందించిన డాక్టర్ పి వి. సత్యనారాయణ రాజు లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న కిడ్నీ సమస్యల వ్యాధి నివారణకు తమ వంతు కృషి చేస్తున్నామని అందుకు ప్రభుత్వ పరంగా కూడా సహకారం అందుతుందని చెప్పారు. దేశంలో కిడ్నీ వ్యాధుల రోగుల సంఖ్య అధికంగా ఉన్న దృష్ట్యా వాటి నివారణకు జిల్లా స్థాయిలో ప్రత్యేక పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. ఆంధ్రప్రదేశ్ విభజన అయిన తర్వాత రాష్ట్ర స్థాయి నెఫ్రాలజీ వైద్యుల సంఘాన్నిఏర్పాటు చేశామని ఆనాటి నుండి క్రమం తప్పకుండా రాష్ట్ర స్థాయి సదస్సులను కమిటీల సహకారంతో నిర్వహిస్తూ ఉన్నామని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో 120 మంది వైద్యులు సభ్యులుగా ఉన్నారని మీరందరి అనుభవాలు రానున్న వైద్య విద్యార్థులకు అందించేందుకే ఎటువంటి సదస్సుల ద్వారా అనేక ప్రజెంటేషన్ ప్రముఖుల చేత ఇప్పించడం జరుగుతోందని చెప్పారు. కాకినాడ సొసైటీ సదస్సును అద్భుతంగా నిర్వహిస్తానని అభినందించారు. రాష్ట్ర కమిటీ కార్యదర్శి డాక్టర్ పాలడుగు రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి సదస్సులను కాకినాడ నిర్వహణకు కాకినాడ సొసైటీ ఆఫ్ నెఫ్రాలజీ కమిటీ ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.రాష్ట్ర నలుమూలల ఉండే కాక చెన్నై ఇతర ప్రాంతాలకు చెందిన మొత్తం 140 మంది నెఫ్రాలజీ వైద్యులు ఈ సదస్సులో పాల్గొన్నారని చెప్పారు. ఈ వైద్య రానున్న యువ వైద్యులకు కిడ్నీ వ్యాధులు వాటి నివారణకు అవసరమైన సాంకేతిక పరమైన పరిజ్ఞానాన్ని అందించేందుకే ఎటువంటి సదస్సులను నిర్వహిస్తూ ఉంటామని చెప్పారు. కాన్ఫరెన్స్ ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి డాక్టర్ డివిఎస్ సోమయాజులు, సంయుక్త కార్యదర్శి డాక్టర్ పి తేజో కృష్ణ,కోశాధికారి డాక్టర్ ప్రవీణ్ సాన,కార్యవర్గ సభ్యులు డాక్టర్ రాజా అమరేంద్ర,డాక్టర్ అనిల్ కుమార్,డాక్టర్ వివిఆర్ హెచ్ శాస్త్రి, డాక్టర్ ప్రవీణ్ రేవు, డాక్టర్ యశ్వంత్ తో పాటు అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

కూటమి పాలనలో సామాన్య ప్రజలపై ఆర్థిక భారం : జగ్గిరెడ్డి

కొత్తపేట , నవంబర్ 01 (గ్లోబల్ వార్త): సామాన్య,మధ్యతరగతి ప్రజలపై కూటమి ప్రభుత్వం నిత్యావసర ధరల ఆర్థిక భారం మోపిందని జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి విమర్శించారు. కొత్తపేట మండలంలో స్థానిక ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. కొత్తపేట మండల జడ్పీటీసీ అభ్యర్థి బండారు సత్తిరాజు (రాజా), మండలంలోని ఎంపీటీసీ అభ్యర్థులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి పలు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుంటూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం పెరుగుతోందని, రోజువారీ కూలీ చేసుకునే కార్మికులు, చిరుద్యోగులు, చిన్న వ్యాపారులు కుటుంబ ఖర్చులను నిర్వహించు కోవడానికి ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కూరగాయలు, వంట నూనెలు, పప్పులు, ఇతర నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో నెలవారీ కుటుంబ బడ్జెట్ తారుమారవుతోందని ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాటి అమలుపై ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని జగ్గిరెడ్డి అన్నారు . సూపర్ సిక్స్ హామీలు, మహిళలకు ఇచ్చిన హామీలు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, రైతులకు సంబంధించిన భరోసా వంటి అంశాలపై ప్రజల్లో నెలకొన్న ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. హామీల అమలు విషయంలో ప్రజలకు కలిగిన ఆశలు, ప్రస్తుతం వారు ఎదుర్కొంటున్న పరిస్థితులను బహిరంగంగా చర్చించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యలు, ఎరువుల కొరత, వ్యవసాయ పెట్టుబడుల భారం, పంటలకు గిట్టుబాటు ధర వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థలు గ్రామాల అభివృద్ధికి కీలకమని, ప్రజల సమస్యలను పరిష్కరించే నాయకత్వాన్ని ఎన్నుకునే విషయంలో ప్రతి ఒక్కరూ అభ్యర్థుల పనితీరు, ప్రజలతో వారి అనుబంధం, గ్రామాభివృద్ధిపై వారి ప్రణాళికలను పరిశీలించాలని ఈ సందర్భంగా వివరించారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తుందని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలుస్తుందని చిర్ల జగ్గిరెడ్డి తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో జడ్పీటీసీ అభ్యర్థి బండారు సత్తిరాజు (రాజా), ఎంపీటీసీ అభ్యర్థులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా 107వ ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కాకినాడ , నవంబర్ 01 (గ్లోబల్ వార్త): ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ 17వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కాకినాడలో ఘనంగా జరిగాయి. ఉదయం నుండే భవన నిర్మాణ, మున్సిపల్, మెడికల్, సానిటేషన్, సెక్యూరిటీ, ఆర్టీసీ, ఆటో, సివిల్ సప్లై హమాలి, వీధివిక్రయ,అంగన్వాడి, ఆశ, మధ్యాహ్నం భోజన పథకం తదితర రంగాల్లో జండా ఆవిష్కరణ ఘనంగా జరిగాయని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ తెలియజేశారు. ముందుగా కాకినాడలో స్థానిక వీర కమల్ థియేటర్ వద్ద ఏఐటియుసి నగర కార్యదర్శి టి అన్నవరం అధ్యక్షతన జెండా ఆవిష్కరణలో ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరై ఏఐటియుసి జెండా ఆవిష్కరణను ఆయన చేశారు. ఈ సందర్భంగా తోకల ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం రాకముందే ఏఐటీయూసీ ఏర్పడిందని, ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అంటే సమూ హం అని బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఆనాడు ఉద్యమిచ్చిన ఏకైక సంఘం ఏఐటీయూసీ అని ఆయన అన్నారు. బొంబాయిలో 1920 అక్టోబర్ 31న లాలా లజపతిరాయ్ దీని వ్యవస్థాపించారని, 107 సంవత్సరాల చరిత్ర గల సంఘం ఏఐటీయూసీ అని నాటినుండి నేటి వరకు కార్మిక, కర్షక, సంఘటిత, అంగటిత, ఉద్యోగ ఉపాధ్యాయులకు అండగా నిరంతరం కార్మికుల శ్రేయస్సు హక్కులకే ఉద్యమిస్తున్న సంఘం ఏఐటీయూసీ అని, నేడు పాలకుల అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని, కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యవసర ధరల్లో బియ్యం ధరల విపరీతంగా పెంచుతున్నారని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదని, దళారులు వ్యవస్థ పెరిగిపోతుందని, రోజురోజుకీ అధిక ధరలు పెరుగుతున్న జీతాలు పెరగడం లేదని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికు లను తక్షణమే పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం కనీస వేతనం 36,000 అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పిం చాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోసం తక్షణమే రద్దు చేయాలని, భవన నిర్మాణ కార్మికులకు యాక్సిడెంట్ పథకం అమలు చేయా లని, ఆటో, హమాలీ, వీధి విక్రయ దారులకు సంక్షేమ బోర్డు ని ఏర్పాటు చేయాలని, కార్మికు లు హక్కులు సాధనకై, స్వార్థం లేని, కుల మతాలు లేని కార్మిక వర్గానికి ఏఐటీయూసీ నిరంతరం ఉద్యమిస్తుం దని ఆయన అన్నారు. అనంతరం 107 వ కేకును కట్ చేస్తూ స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొబ్బిలి శ్రీనివాస రావు, తుపాకుల లక్ష్మీనారా యణ, అప్పన్న, లక్ష్మణ్, రామయ్య, అనిల్, వన మడి కటవేణి, శివ, పెద్దిరెడ్డి త్రిమూర్తులు, వీర బాబు, స్వామి బాబు, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే,మేయర్ పదవులు మీకు తప్ప మరొకరిని ఇవ్వారా ..?

- బీసీల అభ్యున్నతి కోసం ఉద్యమాలు చేసింది మేమే
- హారిక కు మేయర్ కేటాయిస్తే జె.బి.పి, పద్మశాలి సంఘం నుండి ఓడిస్తాం



కాకినాడ , నవంబర్ 01 (గ్లోబల్ వార్త) : బీసీల అభ్యున్నతికి పోరాటాలు చేసింది తానేనని జై భీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రముఖ న్యాయవాది జగ్గారపు మల్లిఖార్జున అన్నారు. భానుగుడిలో ఆపార్టీ కార్యాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ కాకినాడ సిటీ ఎమ్మెల్యే కొండబాబు తమ కుటుంబ సభ్యులు తప్ప మిగతా బీసీలను రాజకీయంగా ఎదిగే ప్రసక్తి లేకుండా వ్యవహరిస్తున్న తీరు పై మండిపడ్డారు. ఎమ్మెల్యే కొండబాబుకు వియ్యంకుడిగా ఉన్న జాబు రామకృష్ణ కాకినాడకు సంబంధం లేని తన కోడలను మేయర్ పదవి కోసం రాజకీయాలతో పరిచయం లేకుండా డబ్బు ఉందనే మదంతో మేయర్ పదవి దక్కించుకోవాలని చూస్తున్నారని, ప్రజాక్షేత్రంలో ఉండి పదవులను ఆశించాలని అలా కాకుండా డబ్బు ఉంది పదవులను కొనేస్తాం అంటే కాకినాడ ప్రజలు చూస్తూ ఊరుకునే పరిస్థితిలో లేరన్నారు. ఎమ్మెల్యే కొండబాబు 2019, 2024 ఎన్నికల అఫిడవిట్ లో రూ. 7కోట్ల 93 లక్షలుగా తన ఆస్తులు ఉన్నాయని, ఎటువంటి అప్పులు లేని ఎమ్మెల్యే కొండబాబు వైట్ రూపంలోనే అంత చూపిస్తే బ్లాక్ రూపంలో ఇంకెంత ఉంటుందో అర్థం చేసుకోవచ్చునన్నారు. ఎమ్మెల్యే కొండబాబు కొండబాబు కుటుంబ సభ్యుల తప్ప మరొక బీసీని ఎమ్మెల్యే కొండబాబు ఎదిగనిరని అన్నారు. బీసీలకు మేయర్ పదవి కేటాయించడం పట్ల కూటమి ప్రభుత్వానికి తాను కృతజ్ఞతలు తెలియజేస్తున్నా నన్నారు. ఎమ్మెల్యే కొండబాబు,జాగు రామకృష్ణ ఇద్దరూ కలిసి కాకినాడ నగరాన్ని సర్వనాశనం చేస్తున్నారని అన్నారు. జాగు హారిక అంటే తనకు ఎటువంటి ద్వేషం లేదని,హారిక తనకు సోదరితో సమానమని,ఈరోజు వరకు ఏ పార్టీ సభ్యత్వం లేకుండా ప్రజాక్షేత్రంలో లేని వారు మేయర్ పదవి ఆశించడం తగదన్నారు. ఎమ్మెల్యే పదవి అడ్డు పెట్టుకుని మేయర్ పదవి కూడా దక్కించుకొని దండుకోవాలని ఎమ్మెల్యే కొండబాబు చూస్తున్నారని మండి పడ్డారు. జాగు హారిక కు మేయర్ పదవి కేటాయిస్తే జెబీపీ, పద్మశాలి సంఘం ఏకమై ఓడించి తీరుతామన్నారు. బీసీల లో అనేక ఉప కులాలు ఉన్నాయని శెట్టిబలిజ, పద్మశాలి, యాదవ్, అగ్నికుల క్షత్రియులు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక కులాలు ఉన్నాయని వాటిని కాకుండా ఇద్దరు వ్యక్తులు కాకినాడలో రాజకీయం చేయాలని చూస్తే ఊరుకోబోమని అన్నారు.



ఆర్నబ్ తుపాను నష్టాలపై క్షేత్రస్థాయిలో కేంద్ర బృందం పరిశీలన

అర్నబ్ బాధితులకు తగిన ఆర్థిక సాయం అందించాలి : కలెక్టర్ మహేష్ కుమార్

అంబాజీపేట , నవంబర్ 01 (గ్లోబల్ వార్త): డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఆర్నబ్ తుపాను కారణంగా జరిగిన నష్టాలను అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వం నియమించిన అంతర్ మంత్రిత్వ శాఖల బృందం జిల్లాలో పర్యటించింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ చిత్తరంజన్ దాష్ నేతృత్వంలోని బృందం రావులపాలెం, అంబాజీపేట మండలంలోని గంగలకుర్రు, వాకలగరువులతో పాటు అంతర్వేదిపాలెం, సఖినేటిపల్లి తదితర ప్రాంతాల్లో పర్యటించి నష్టాలను పరిశీలించింది. గంగలకుర్రులో నీట మునిగి నేలకొరిగిన వరి పంటలను, వాకలగరువులో దెబ్బతిన్న కొబ్బరి, అరటి తోటలను పరిశీలించి బాధిత రైతులతో మాట్లాడి వివరాలు సేకరించింది. అంతర్వేదిపాలెంలో దెబ్బతిన్న ఇళ్లు, మత్స్యకార బోట్లు, తీరప్రాంత ఆస్తులను, సఖినేటిపల్లిలో విరిగిన విద్యుత్ స్తంభాలు, తెగిపోయిన విద్యుత్ తీగలను పరిశీలించింది. అంతకుముందు రావులపాలెంలోని సీఆర్సీలో జిల్లా యంత్రాంగం తుపాను నష్టాలపై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చింది. నష్టాలకు సంబంధించిన ఫొటో ఎగ్జిబిషన్ను కేంద్ర బృందం తిలకించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ జిల్లాలో వ్యవసాయ, ఉద్యాన పంటలు, గృహాలు, మత్స్యకార బోట్లు, విద్యుత్ వ్యవస్థకు జరిగిన నష్టాలను కేంద్ర బృందానికి వివరించారు. బాధిత రైతులు, మత్స్యకారులు, తీరప్రాంత ప్రజలకు కేంద్ర ప్రభుత్వం నుంచి తగిన ఆర్థిక సహాయం అందించాలని కేంద్ర బృందానికి ఆయన విజ్ఞప్తి చేశారు. వివిధ శాఖల సమన్వయంతో నష్టాల అంచనా, సహాయక చర్యలు, విద్యుత్ పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా జాయింట్ కలెక్టర్ వై. ఖోమ్ నిడియా దేవి, ఎస్పీ రాహుల్ మీనా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. పరిశీలన పూర్తి చేసుకున్న కేంద్ర బృందం సాయంత్రం కాకినాడ జిల్లా పర్యటనకు బయలుదేరి వెళ్లింది. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి, డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎమ్. వి.రామారావు, ప్రధాన శాస్త్రవేత్త (వరి), మారుటేరు పరిశోధన కేంద్రం డా. ఎమ్. గిరిజా రాణి, సమన్వయ కర్త, ఏరువాక కేంద్రం, డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా డా.ఎమ్. నందకిషోర్, డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఆత్మా కె.బాబూరావు, సహాయ వ్యవసాయ సంచాలకులు, జిల్లా వనరుల కేంద్రం ఎ.వి.ఎస్.రాజశేఖర్, పి.గన్నవరం సహాయ వ్యవసాయ సంచాలకులు, సి. హెచ్. డి. విజయ కుమార్, అంబాజీపేట మండల వ్యవసాయ అధికారి, కె. ధర్మ ప్రసాద్, ముక్కామల వ్యవసాయ విస్తరణ అధికారి పి. జాబేజ్ శాస్త్రి, గంగలకుర్రు, ఇరుసుమండ, పుల్లేటికుర్రు, వాకలగురువు గ్రామల రైతులు, రైతు నాయకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా దేవీపట్నం

ఎంఈఓ త్రిమూర్తులు పదవీ విరమణ కార్యక్రమం



దేవీపట్నం , నవంబర్ 01 (గ్లోబల్ వార్త): పోలవరం జిల్లా దేవీపట్నం మండల విద్యా శాఖాధికారిగా విధులు నిర్వహిస్తున్న త్రిమూర్తులు పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. రంపచోడవరంలో జరిగిన కార్యక్రమానికి ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, మిత్రులు భారీగా హాజరయ్యారు. దేవీపట్నంలో ఆయనకు ఘనంగా వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోలవరం జిల్లా డిడిఓ రుక్మిణమ్మ, డిఈఓ శ్రీరామ్ మూర్తి హాజరయ్యారు. అలాగే వివిధ మండలాలకు చెందిన ఎమ్ఈఓ లు, ఉపాధ్యాయులు, యుటిఎఫ్ నాయకులు, మండలంలో పాఠశాలల చైర్మన్లు, సభ్యులు, పూర్వ విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, ఎమ్ఈఓ త్రిమూర్తులు విద్యాశాఖలో చేసిన సేవలను కొనియాడారు. ఆయన నిబద్ధత, క్రమశిక్షణ ఉపాధ్యాయులందరికీ ఆదర్శమని పేర్కొన్నారు.

నేటి నుండి తపాలశాఖ డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ ప్రచారం

కాకినాడ , నవంబర్ 01 (గ్లోబల్ వార్త): భారతీయ తపాలా చెల్లింపుల బ్యాంక్, పెన్షనర్ల సంక్షేమ శాఖతో కలిసి దేశవ్యాప్తంగా డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ ప్రచారం నిర్వహిస్తోంది. నవంబర్ 1వ తేదీ నుండి నవంబర్ 30వ తేదీ వరకు దేశవ్యాప్తంగా 2,000 జిల్లాలు/ఉప జిల్లాల్లో ఈ ప్రచారం నిర్వహిస్తున్నట్లు కాకినాడ డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ కే కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఫేస్ ఆథెంటికేషన్ సాంకేతికత, వేలి ముద్రల బయోమెట్రిక్ ధృవీకరణ ద్వారా డిజిటల్ విధానాల వినియోగాన్ని మరింత పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. మారు మూల ప్రాంతాల్లో నివసించే వారితో సహా దేశంలోని పెన్షనర్లందరికీ, సీనియర్ సిటిజన్ పెన్షనర్లకు వారి ఇంటి వద్దకే ఈ సేవలను అందించడంఈ కార్యక్రమం ఉద్దేశ్యమన్నారు. దేశవ్యాప్తంగా విస్తరించిన పోస్టుమ్యాన్లు, గ్రామీణ డాక్ సేవకుల నెట్వర్క్ను వినియోగించుకుని పోస్టాఫీసులు, పెన్షనర్ల ఇళ్ల వద్ద శిబిరాల ద్వారా డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సేవలను అందిస్తారన్నారు. కాకినాడ జిల్లాలోని కేంద్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగసంస్థలు, పెన్షన్ దారులు ఈ సేవలు వినియోగించుకోవాలని కోరారు. పోస్టుమ్యాన్, గ్రామీణ డాక్ సేవక్ ద్వారా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ కోసం జీఎస్టీతో కలిపి రూ.70/- లావాదేవీ రుసుము వసూలు చేయబడుతుందన్నారు. ఈ సేవ పొందడానికి పెన్షనర్లు తమ ఆధార్ నంబర్, పెన్షన్ వివరాలను అందించాలి. ధృవీకరణ పత్రం రూపొందించే ప్రక్రియ పూర్తయిన తర్వాత, పెన్షనర్ మొబైల్ నంబర్కు నిర్ధారణ మెసేజ్ రూపంలో అందుతుంది. మర్నాడు జీవన్ ప్రమాణ్ వెబ్సైట్ ద్వారా ధృవీకరణ పత్రాన్ని వీక్షించవచ్చు.

పోలవరం పోలీసులకు సెల్యూట్.. చోరీ చేయబడ్డ 23 మొబైల్స్ రికవరీ

రంపచోడవరం , నవంబర్ 01 (గ్లోబల్ వార్త): పోలవరం జిల్లా పోలీసులు మరోసారి తమ పనితీరుతో ప్రజల ప్రశంసలు అందుకున్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో పోగొట్టుకున్న 23 విలువైన మొబైల్ ఫోన్లను పోలీసులు విజయవంతంగా రికవరీ చేశారు. బాధితుల ఫిర్యాదులను స్వీకరించిన పోలీసులు, సిఈఐఆర్ పోర్టల్ సహాయంతో ఫోన్లను ట్రాక్ చేసి రికవరీ చేశారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ చక్రవర్తి చేతుల మీదుగా బాధితులకు ఫోన్లు అందజేశారు. ఫోన్లు తిరిగి పొందిన బాధితులు ఆనందం వ్యక్తం చేస్తూ, జిల్లా ఎస్పీకి, పోలీస్ సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఓఎస్డి జావలి ఆల్ఫోన్సా, డీఎస్పీ అక్షఫ్ ఆలీ, ఏఆర్ డీఎస్పీ సీతారాముడు, ఎస్బి సీఐ భాను ప్రసాద్, ఆర్ఐ ప్రసాద్ బాబు, సీఐ గోపి నరేంద్ర ప్రసాద్, ఎస్సై రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలు



సామర్లకోట , నవంబర్ 01 (గ్లోబల్ వార్త): కాకినాడ నగరం ఉండూరులో గల లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాలలో ప్రతి సంవత్సరం జాతీయ నాయకుల జయంతులు, జాతీయ ప్రాముఖ్యత కలిగిన దినోత్సవాలను నిర్వహిస్తూ విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ సమైక్యత, సామాజిక బాధ్యత మరియు విలువలను పెంపొందించేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూఉంటారు. ఈ సంప్రదాయంలో భాగంగా ఈ సంవత్సరం కూడా అక్టోబర్ 31వ తేదీన భారతదేశ ఉక్కుమనిషి, స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని లక్ష్య పాఠశాలలో జాతీయ ఐక్యతా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డా. నల్లమిల్లి సుగుణారెడ్డి, ప్రిన్సిపాల్ వందన బొహ్రా, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సర్దార్ వల్లభాయ్ పటేల్ కి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులు స్వయంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన వట్ల తమ గౌరవాన్ని, దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో జాతీయ నాయకుల పట్ల గౌరవభావాన్ని, దేశ చరిత్ర పట్ల అవగాహనను పెంపొందించింది. ఈ సందర్భంగా విద్యార్థులం దరూ జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేసి, దేశ సమైక్యతను, సమగ్రతను, భద్రతను కాపాడటానికి అంకితభావంతో కృషి చేస్తామని దేశంలోని భిన్న భాషలు, సంస్కృతులు, సంప్రదాయాలు మన జాతీయ ఐక్యతకు ప్రతీకలని, వాటిని గౌరవిస్తూ పరస్పర సహకారంతో, సోదర భావంతో మెలుగు తాం అని ప్రతిజ్ఞ చేసారు. లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాల డైరెక్టర్ డా. నల్లమిల్లి సుగుణారెడ్డి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవిత విశేషాలు, స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన చేసిన పోరాటం, స్వాతంత్ర్యం అనంతరం భారతదేశంలోని అనేక సంస్థానాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి దేశ సమైక్యతకు ఆయన చేసిన అసమానమైన కృషి గురించి విద్యార్థులకు వివరించారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆయన చూపిన దూరదృష్టి, నాయకత్వ లక్షణాలు నేటి తరానికి ఆదర్శప్రాయ మని తెలియజేశారు. ప్రిన్సిపాల్ వందన బొహ్రా మాట్లాడుతూ, విద్యార్థులు చిన్ననాటి నుంచే క్రమ శిక్షణ, ఐక్యత, దేశభక్తి, సామాజిక బాధ్యత వంటి విలువలను అలవర్చుకోవాలని పేర్కొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యత కోసం చేసిన కృషి ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని, విద్యార్థులు ఆయన ఆదర్శాలను జీవితంలో ఆచరించాలని ఆకాంక్షించారు.

ఉత్సాహంగా 'రన్ ఫర్ యూనిటీ'

దేశ సమైక్యత, సమగ్రతకు ప్రతీక ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ : జిల్లా ఎస్పీ బిందు మాధవ్

కాకినాడ , నవంబర్ 01 (గ్లోబల్ వార్త): ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నిర్వహించే జాతీయ ఏక్తా దివస్ సందర్భంగా కాకినాడ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆధ్వర్యంలో పోలీను అధికారులు, సిబ్బంది కాకినాడ సర్పవరం పోలీసు స్టేషన్ నుంచి రిజర్వ్ పోలీసు లైన్స్ మీదుగా జిల్లా పోలీసు కార్యాలయం వరకు ఐక్యతా పరుగులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బందితో పాటు స్థానికులు,మీడియా ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమైక్యతకు చేసిన సేవలు చిరస్మరణీయం. స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని వందలాది సంస్థానాలను ఏకతాటిపైకి తీసుకు వచ్చి అఖండ భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహనీయుడు పటేల్ ఆయన దృఢ సంకల్పం, నాయకత్వ లక్షణాలు, దేశభక్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.విభిన్న భాషలు, సంస్కృతులు, సంప్రదాయాలు కలిగిన భారతీయులందరినీ ఐక్యంగా ఉంచడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని అన్నారు. దేశ సమగ్రత,సమైక్యతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు.కుల,మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా జాతీయ సమైక్యతా భావాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధి, శాంతి భద్రతలు,ప్రజల మధ్య సోదరభావం కొనసాగాలంటే ఐక్యత ఎంతో అవసరమని పేర్కొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, భావితరాలకు దేశభక్తి, ఐక్యతా స్ఫూర్తిని అందించాలని తెలిపారు.ఆయన జయంతి సందర్భంగా నిర్వహించే ఏక్తా దివస్ కార్యక్రమాలు దేశ సమైక్యత పట్ల మనందరిలో మరింత నిబద్ధతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఎస్పీ అందరితో ఏక్తా దివస్ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం జిల్లా ఎస్పీ, ఇతర పోలీసు అధికారులు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ డాక్టర్ మహంతి కిషోర్ కుమార్,అడిషనల్ ఎస్పీ ఏఆర్ ఎస్. శ్రీనివాసరావు,ఎస్బీ డీఎస్పీ కె.వి.వి. సత్యనారాయణ, ఏఆర్ డీఎస్పీ వి.జి. శ్రీహరి రావు, ఆర్ఐలు, సీఐలు, ఎస్సైలు,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ సమైక్యతా దినోత్సవం



కాకినాడ , నవంబర్ 01 (గ్లోబల్ వార్త): ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు. స్వాతంత్ర సమరయోధునిగానే కాకుండా స్వాతంత్రా నంతరం సంస్థానాలు విలీనం కావడానికి గట్టి ప్రయత్నం చేసి సఫలుడైన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్. అక్టోబర్ 31వ తేదీ ఉక్కుమనిషి 151వ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం ఆదిత్య డిగ్రీ కళాశాలలో జరిగింది. సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి డాక్టర్ నాయుడు, సత్య సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల వ్యవస్థాపకులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ అడ్డాల మాట్లాడుతూ మాట్లాడుతూ " భారతదేశ తొలి ఉప ప్రధాని, తొలి హోం మంత్రి 'సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్' జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని (రాష్ట్రీయ ఏకతా దివస్) జరుపుకుంటామని భారతదేశపు ఆధునిక ఆల్ ఇండియా సర్వీసెస్ వ్యవస్థను రూపొందించినందున ఆయనను "ఫాదర్ ఆఫ్ ఇండియన్ సివిల్ సర్వీసెస్" అని కూడా పిలుస్తారని , జాతిని ఏకతాటిపై నిలిపి, ఐక్యతకు చిరునామాగా నిలిచిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ "లక్ష్య సాధనకు విద్యార్థులు ఉక్కు మనిషిని ఆదర్శంగా తీసుకొని ఉక్కు సంకల్పంతో లక్ష్యాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు " సంస్థానాల విలీకరణలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర" అనే అంశంపై వక్తృత్వ పోటీ నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో విజేతలకు డాక్టర్ అడ్డాల చేతుల మీదుగా ప్రశంసాపత్రం మరియు జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, డి అశ్విని మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

మహా' ఉత్కంఠ..ఆసక్తికరంగా సాగిన గ్రేటర్ ఎన్నికలు

విశాఖపట్నం , నవంబర్ 01 (గ్లోబల్ వార్త): గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ)లో ఎన్నికల సందడి ముగిసింది. ఓటర్లు తమ తీర్పును బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తం చేశారు. ఇప్పుడు అందరిలోనూ ఫలితాలపై ఆసక్తి నెలకొంది. గ్రేటర్ పీఠాన్ని దక్కించుకునేదెవరోనన్న చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే, క్షేత్రస్థాయిలో పరిస్థితిని తెలుసుకునేందుకు 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధులు యత్నించినప్పుడు పలు ఆసక్తికరమైన విషయాలు వెల్లడయ్యాయి. నగర పరిధిలోని మెజారిటీ వార్డుల్లో కూటమి ప్రభుత్వం పట్ల సానుకూలత వ్యక్తమైంది. కొన్ని వార్డుల్లో మాత్రం పోటీ వాతావరణం కనిపించింది. నగర పరిధిలోని పలు ప్రాంతాల్లో ఓటర్లను పలకరించగా దాదాపు 50 శాతం మంది తాము ఎవరికి ఓటేశామన్న విషయాన్ని వెల్లడించేందుకు ఇష్టపడలేదు. వీరిలో ఎక్కువ మంది ఎవరైనా ఒకటేనన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేయడం గమనార్హం. ఓటు వృథా చేసుకోకూడదన్న ఉద్దేశంతో పోలింగ్ కేంద్రానికి వచ్చినట్టు పేర్కొన్నారు. ఇక మిగిలిన వారిలో సగానికిపైగా కూటమి అభ్యర్థులకు ఓటేశామని చెప్పగా, మిగిలినవారు వైసీపీ అభ్యర్థులకు ఓటేసినట్టు వెల్లడించారు. కూటమికి ఓటేశామని చెప్పిన వారిలో ఎక్కువమంది అభివృద్ధి గురించి ప్రస్తావించారు. కూటమి గెలిస్తే నగర అభివృద్ధి మరో స్థాయికి చేరుకుంటుందని కృష్ణా కళాశాలలో ఓటేసిన రాజేంద్ర పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీని గెలిపించుకుంటేనే అభివృద్ధి సమాంతరంగా ముందుకు సాగుతుందని, లేదంటే ఇబ్బందులు పడాల్సి ఉంటుందని లక్ష్మీ తరుణి అనే మహిళ చెప్పారు. విశాఖపట్నం అభివృద్ధిలో టీడీపీ పాత్ర మరువలేనిదని, దాన్ని కొనసాగించాలంటే మేయర్ పీఠాన్ని కూటమి గెలుచుకోవడం తప్పనిసరి అని సీతమ్మధార వద్ద ఓటు హక్కు వినియోగించుకున్న నవీన్ అనే యువకుడు తెలిపాడు. నగరంలో తొలి నుంచి తెలుగుదేశం పార్టీకి పట్టు ఉందని, అది కొనసాగుతుందని ఈ ఎన్నికల ఫలితాలు మరోసారి రుజువు చేస్తాయని శివకృష్ణ అనే యువకుడు పేర్కొన్నాడు.

కనకదుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో అన్నదానం



కాకినాడ , నవంబర్ 01 (గ్లోబల్ వార్త): గాంధీనగర్ రైతు బజార్ ప్రాంగణంలో ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సుమారు 4, వేల మందికి అన్నదానం నిర్వహించారు ఈ అన్నదానానికి డా, మూర్తి, దండు మహంతి లక్ష్మణ రావు, కర్రి చిన్నబాబు ,కూనపురెడ్డి శంకర్ నారాయణ, వీర్ల నాగేశ్వర రావు తదితరులు పర్యవేక్షించి అన్నదానానికి వచ్చిన భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా చివరివరకు అన్ని పదార్థాలు అందేలా దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి పలువురు దాతలు సహకరించారని వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు ఆలయ ప్రధాన అర్చకులు శేషు తెలియజేశారు.

ఏఐటియుసి 107 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కార్మికుల భారీ ర్యాలీ



రాజమండ్రి , నవంబర్ 01 (గ్లోబల్ వార్త): రాష్ట్రంలో ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను వెట్టి చాకిరీ రూపంలో పని చేసేస్తున్నారని ఏఐటీయూసీ అగ్రభాగాన ఉండి అన్ని కార్మిక సంఘాలను కలుపు కొంటూ ఔట్ సోర్సింగ్ వ్యవస్థ రద్దు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు పిలుపు నిచ్చారు ఉదయం ఏఐటీయూసీ 107 వ వ్యవస్థాపిక దినోత్సవం సందర్భంగా నగరం లో క్వారీ సెంటర్, తుమ్మలోవ, సీతంపేట ప్రాంతాల్లో జెండాలు ఎంగరవేసి చివరగా స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ జెండాను తాటిపా క మధు ఆవిష్కరించారు .అనంతరం ఏఐటీయూసీ 107వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజమండ్రిలో కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమనకు రాష్ట్ర కార్యదర్శి అల్లం వెంకటేశ్వరావు అధ్యక్షత వహించారు . ముఖ్య అతిథిగా హాజరైన ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు మాట్లాడుతూ.. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగ వ్యవస్థను రద్దు చేసి కార్మికులందరినీ రెగ్యులర్ చేసే వరకు ఏఐటీయూసీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ.34 వేలు చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కార్మికుల హక్కులకు, ఉద్యోగ భద్రతకు, సంఘటితంగా పోరాడే హక్కుకు ముప్పుగా పరిణమిస్తున్నాయని ఆయన విమర్శించారు. ఈ కోడ్స్ అమలుతో కార్మికుల జీవితాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులు ఎన్నో సంవత్సరాల పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను కాపాడుకోవడానికి ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యదర్శి అల్లం వెంకటేశ్వరావు, సిటీ ప్రధాన కార్యదర్శి కాకి శారద మాట్లాడుతూ ఏఐటీయూసీ చరిత్ర కార్మికుల పోరాట చరిత్ర అని, 1920 అక్టోబర్ 31న బొంబాయిలో ఏర్పడిన ఏఐటీయూసీ నాటి నుంచి నేటి వరకు కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతోందని తెలిపారు. కేవలం కార్మికుల సమస్యలకే పరిమితం కాకుండా భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ ఏఐటీయూసీ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. జిల్లా నేతలు బంగారు గిరి , గుడిపు గిరి మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో కార్మికుల ఐక్యత అత్యంత అవసరమని, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, కనీస వేతనాల పెంపు, పెన్షన్, ఉద్యోగ భద్రత, కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ కార్మికుల క్రమబద్ధీకరణ కోసం నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ 107వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కార్మిక హక్కుల సాధనకు మరోసారి సమరశంఖం పూరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిటీ సహాయ కార్యదర్శి మీసాల దేవి., మీసాల రమణ కోశాధికారి సరస్వతి, సుగుణ రావు, కారింగ్ భద్ర రావు. వడ్డాది సతీష్. ముత్యాల వరలక్ష్మి. ముత్యాల పాండు. భవిష్యెట్టి మూర్తి. ఆకుల దుర్గా భవాని తదితరులు పాల్గొన్నారు

రాప్తాడు ఉన్మాదిపై పోలీసు కాల్పులు



అమరావతి , నవంబర్ 01 (గ్లోబల్ వార్త): ఎలక్ట్రిక్ రంపంతో విద్యార్థినిపై పాశవిక దాడిచేసిన ఉన్మాదికి, 24 గంటల్లోపే పోలీసులు బేడీలు వేశారు. తరగతి గదిలోకి వెళ్లి, అందరి ముందే దారుణానికి పాల్పడ్డ అతడు, తనను పట్టుకోవడానికి వచ్చిన పోలీసులపైనా దాడికి ప్రయత్నించాడు. దీంతో.. కాళ్లపై కాల్చి ఆ ఉన్మాదిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 'అమ్మాయిలపై చెయ్యి పడితే ఖబడ్దార్' అనే రాష్ట్ర ప్రభుత్వ హెచ్చరికను ఆచరణలో అమలుచేసి చూపారు. విషయం తెలియగానే ప్రజలు వీధుల్లోకి వచ్చి బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకొన్నారు. అనంతపురం జిల్లా రాప్తాడు జడ్పీ ఉన్నతపాఠశాలలో పదో తరగతి విద్యార్థినులపై విచక్షణారహితంగా హేమంత్ దాడి చేసి పరారైన విషయం తెలిసిందే. అతడు ఆత్మకూరు అటవీప్రాంతంలో తలదాచుకున్నట్లు సమాచారం రావడంతో ఆదివారం మధ్యాహ్నం పోలీసు బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. దీన్ని పసిగట్టిన హేమంత్ తప్పించుకునేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో రాప్తాడు సీఐ వెంకటేశ్వర్లుపై కత్తితో దాడిచేసి గాయపరిచాడు. అనంతరం పారిపోతున్న నిందితుడిపై పోలీసులు కాల్పులు జరిపారు. బుల్లెట్ గాయాలు తగిలి కుప్పకూలిన హేమంత్‌ను సంఘటనా స్థలం నుంచి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

రోల్ బాల్ వరల్డ్ కప్
ఫ్రీ ఇండియా టీం కి ఫ్యూచర్ కిడ్స్ కళాశాల విద్యార్థిని ఎంపిక



కాకినాడ , నవంబర్ 01 (గ్లోబల్ వార్త): సెకండ్ జూనియర్ "రోల్ బాల్ వరల్డ్ కప్" ఫ్రీ ఇండియా టీం కి ఒకొక్క రాష్ట్రం నుండి ఒకరు లేదా ఇద్దరు చొప్పున విద్యార్థులు ఎంపిక కాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. వారిలో ఒకరైన మహమ్మద్ రైషా ముజమ్మిల మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఎంపిక కావడం గర్వకారణం. ఈమె ఫ్యూచర్ కిడ్స్ కళాశాలలో ఇంటర్ యం.పి.సి లో మొదటి సంవత్సరం చదువుతున్నారు. ఈమె తల్లి తల్లిదండ్రులు అయిన జాఫర్ షరీఫ్ , గౌసియా తబస్సుమ్ లు ముజమ్మిల కు చిన్నతనం నుండి రోల్ బాల్ లో శిక్షణ ఇప్పించారు. ముజమ్మిల ను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, స్నేహితులు అభినందించారు. అలాగే తాను భవిష్యత్తులో పాల్గొనే టోర్నమెంట్స్ అన్నింటిలోనూ విజయాలు సాధించి మన రాష్ట్రానికి అలాగే మన దేశానికి మంచి గుర్తింపు తేవాలని అందరూ ఆకాంక్షించారు.

వైసీపీ పాలనలో నిర్లక్ష్యానికి గురైన యాంకరేజ్ పోర్టు



కాకినాడ , నవంబర్ 01 (గ్లోబల్ వార్త): కాకినాడ యాంకరేజ్ పోర్టు అభివృద్ధిని, అక్కడ పనిచేస్తున్న కార్మికుల సంక్షేమాన్ని గత వైసీపీ పాలకులు పూర్తిగా విస్మరించారని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు విమర్శించారు. పోర్టులో ఏళ్ల తరబడి పేరుకుపోయిన సమస్యలను గత పాలకులు పట్టించుకోకపోవడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. కాకినాడ యాంకరేజ్ పోర్టులో ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పర్యటించి, అక్కడ పనిచేస్తున్న కార్మికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పోర్టులో నెలకొన్న సమస్యలు, కార్మికులు ఎదుర్కొం టున్న ఇబ్బందులను వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా పోర్టు జెట్టీలో డ్రెడ్జింగ్ పనులు చేపట్టాలని, కార్మికుల సౌకర్యార్థం విశ్రాంతి భవనాన్ని నిర్మించాలని, తాగునీటి అవసరాల కోసం ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. యాంకరేజ్ పోర్టు కార్యకలాపాల్లో కీలకపాత్ర పోషిస్తున్న కార్మికులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో గత పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని కార్మికులు ఎమ్మెల్యేకు వివరించారు. ఎన్నో ఏళ్లుగా సమస్యలు ఉన్నప్పటికీ వాటి పరిష్కారానికి సరైన చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల విజ్ఞప్తులను సావధానంగా విన్న ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ, యాంకరేజ్ పోర్టు కాకినాడకు ఎంతో కీలకమైనదని, దాని అభివృద్ధితో పాటు కార్మికుల సంక్షేమానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించి, దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. కార్మికులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పోర్ట్ అధికారి ధర్మశాస్త్రకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోర్ట్ ఆఫీసర్ ధర్మశాస్త్ర, పినపోతు రాము, పితానీ నూకరాజు, పినపోతు జీవారత్నం, తలాటం వీరబాబు, ఓలేటి పాండు, పట్టా ధనలక్ష్మి, పాలిపు రాజు, బలసాడి శ్రీను, ఆదం సతీష్, తదితరులు పాల్గొన్నారు.

అర్నబ్ తుఫాను బాధిత మత్స్యకారులను తక్షణమే ఆదుకోవాలి!



పాయకరావుపేట , నవంబర్ 01 (గ్లోబల్ వార్త): ఏపీ రాష్ట్ర మత్స్య కారుల కు సంబంధించి దెబ్బతిన్న సుమారు 100 ల ఫిషింగ్ బోట్లకు మునిగిపోయిన బోట్లకు 100 శాతం పదిహారం అందించాలని జాతీయ మత్స్య కార సంఘం.ఏపీ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. గతంలో బియ్యం పంపిణీలో జరిగిన అవకతనకలు పునరావృ తం కాకుండా, ణదీ ద్వారా నేదుగా మత్స్య కారుల ఖాతాల్లో పరిహారం జమ చేయాలన్నాదు. ఏపీ లో అర్నబ్ తుఫాను ప్రభాసంతో ఉత్తరాంద్రతో దీంతో ఉత్తరాంద్రతో పాటు గోదావరి జిల్లాల్లో తీవ్ర సష్టం వాటిల్లిందని జాతియ మత్స్య కార సంఘం ఏపీ రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు అవేదన వ్యక్తం చేశారు. అంత దైర్యం తుఫాను కారణంగా సష్టపోయిన మత్స్యకారులను తక్షణమే అదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాదు.తుఫాను హెచ్చరికలతో మత్స్యకారులు తమ బోట్లను ముందుగానే ఫిషింగ్ హార్బర్ల వద్దకు వేర్చిసప్పటికే, వినుగాలులు, సముద్రపు అలల ఉధృతికి బోట్లు ఒకదానికొకడి ఢీకొని పాడవడమే కాకుండా నీట మునిగిపోయాయన్నాదు. సముద్రపు అలలకు బోట్లు కనిపించకుండా పోయి స బోట్లయజమానులకు 100 శాతం సష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు, పాక్షికంగా దెబ్బతిన్న బోట్లను అధికారులతో పరిశీలించి, వాస్తప సష్టాన్ని అంచనా వేసి మరమ్మతుల కోసం తగిన పదిహారం మంజూదు వేయాలన్నాదు. తుఫాను కారణంగా సుమారు పది రోజాల పాటు సమంద్రంలో వేటకు వెళ్లితేక ఆదాయం కోల్పోయిస మత్స్యకార కుటుంబాలకు తక్షణ అధిక సహాయం అందంచాలి, అదులైన మత్స్యకార కుటుంబాలకు, ప్రభుత్వం ప్రకటించిన సహాయం బాధితులకు పూర్తిగా అందేలా పర్యలు తీసుకోని మత్స్య కారులకు న్యాయం వెయ్యాలని అన్నాదు. బోట్ల సష్టపదిహారం, చేట నిలిచిపోయిన కాలానికి అర్ధిక సహాయం వంటే అంశాల్లో పారదదకత పాటించాలన్నాదు. సష్టపోయిన ప్రతి అర్తుడిని గుర్తించి, ఎరాంటి వివక్షకు, దశాదుల తోక్యానికి తావుతేకుండా పదిహారం అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ద్వారా ప్రత్యేక పరిహారం మంజూదు చేయడంతో పాటు, వర్తించే విపత్తు సహాయ నిబండనల ప్రకారం కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని కూడా తీసుకోవాలని ఏపీ రాష్ట్ర అద్యక్షులు మోసా అప్పలరాజా అన్నాడు.

ఎం.ఎస్.ఎన్ క్యాంపస్‌లో జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలు



కాకినాడ , నవంబర్ 01 (గ్లోబల్ వార్త): ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, ఎం.ఎస్.ఎన్ క్యాంపస్, కాకినాడలో జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి మరియు భారత మాజీ ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్.ఎస్.ఎస్ యూనిట్ -1 మరియు యూనిట్ -2 సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ ఎస్. ప్రశాంతి శ్రీ హాజరై, ఇరువురు మహనీ యుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, సర్దార్ పటేల్ దేశ సమగ్రత కోసం చేసిన కృషి, ఇందిరా గాంధీ దేశ అభివృద్ధికి, దేశ భద్రతకు చేసిన సేవలను కొనియాడారు. యువత వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎన్.ఎస్.ఎస్ యూనిట్-1 మరియు యూనిట్-2 అధికారులు డా. కె. హరిబాబు మరియు డా. పి. ఉమా రజిత మాట్లాడుతూ, సేవా కార్యక్రమాల్లో విద్యార్థుల పాత్రను వివరించారు. అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరిం చుకుని విద్యార్థులు, అధ్యా పకులతో జాతీయ సమైక్య తా ప్రతిజ్ఞ చేయించారు. కార్య క్రమం లో అధ్యాపకులు వై. మనోజ్ దేవా మరియు బోధనేతర సిబ్బంది పి. సూరిబాబు ప్రసం గించి, ఇరువురు నాయకుల జీవిత విశేషాలను, దేశానికి వారు చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్య క్రమంలో డా.హారిక, మహ్మద్ నదీమ్, డా.శ్రీదేవి, డా. గోపి , డా. విజ య శ్రీ, రాధామాధవి ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని మహనీయులకు ఘన నివాళులు అర్పించారు.

దూసుకొస్తున్న 'మురసు' తుపాను

ఒకటి తరువాయి ఈ తుపాను, రానున్న 24 గంటల్లో తీవ్ర తుపానుగా మారనుందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. నవంబర్ 2వ తేదీ రాత్రి సమయంలో దక్షిణ కోస్తాంధ్రలోని నెల్లూరు, నర్సాపురం మధ్య, ఒంగోలుకు సమీపంలో ఇది తీరం దాటే అవకాశం ఉందని అంచనా వేసింది. తీరం దాటే సమయంలో గంటకు 100 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని, కొన్ని సందర్భాల్లో గాలి వేగం గంటకు 120 కిలోమీటర్లకు చేరుకోవచ్చని తెలిపింది. భారత వాతావరణ శాఖ ఆదివారం సాయంత్రం విడుదల చేసిన బులెటిన్ ప్రకారం, 'మురసు' తుపాను గత ఆరు గంటల్లో గంటకు 25 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ వాయవ్య దిశగా పయనించింది. ప్రస్తుతం ఇది చెన్నైకి ఆగ్నేయంగా 420 కిలోమీటర్లు, నెల్లూరుకు ఆగ్నేయంగా 490 కిలోమీటర్లు, మచిలీపట్నానికి ఆగ్నేయంగా 500 కిలోమీటర్లు, కావలికి తూర్పు ఆగ్నేయంగా 510 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఆదివారం రాత్రి నాటికి ఇది మరింత బలపడి తీవ్ర తుపానుగా రూపాంతరం చెందుతుందని అధికారులు స్పష్టం చేశారు. ఆ తర్వాత వాయవ్య దిశగా కదులుతూ నవంబర్ 2న సాయంత్రం లేదా రాత్రి వేళకు ఆంధ్రప్రదేశ్ తీరాన్ని సమీపిస్తుంది.

తీర ప్రాంత జిల్లాలపై తీవ్ర ప్రభావం

తుఫాను తీరం దాటే సమయంలో దాని ప్రభావం దక్షిణ కోస్తాంధ్ర జిల్లాలపై తీవ్రంగా ఉండే అవకాశం ఉంది. ముఖ్యంగా బాపట్ల, గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాల్లోని లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. సముద్రపు అలలు సాధారణం కంటే 1 నుంచి 1.5 మీటర్ల ఎత్తు వరకు ఎగసిపడే అవకాశం (స్టార్మ్ సర్జ్) ఉందని, దీనివల్ల తీర ప్రాంతాలు జలమయం కావచ్చని అప్రమత్తం చేసింది. ఈ నాలుగు జిల్లాల్లో సముద్రపు పోటు ప్రభావం గరిష్ఠంగా ఉంటుందని ప్రత్యేకంగా పేర్కొంది. తుపాను ప్రభావంతో కోస్తాంధ్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని, ప్రజలు, మత్స్యకారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

తుపాను గమనం, బలహీనత

నవంబర్ 2న రాత్రి తీరం దాటిన తర్వాత 'మురసు' తుపాను క్రమంగా బలహీనపడుతుంది. భూభాగంపైకి ప్రవేశించాక, నవంబర్ 3వ తేదీ ఉదయానికి తీవ్ర తుపాను నుంచి సాధారణ తుపానుగా మారుతుంది. ఆ తర్వాత మరింత బలహీనపడి వాయుగుండంగా, ఆపై అల్పపీడనంగా మారుతుందని ఐఎండీ అంచనా వేసింది. ఇన్ శాట్ 3డీఎస్ ఉపగ్రహ చిత్రాల ప్రకారం, తుపాను కేంద్రం వద్ద దట్టమైన మేఘాలు కేంద్రీకృతమై ఉన్నాయని, ఇది దాని తీవ్రతకు నిదర్శనమని నిపుణులు విశ్లేషిస్తున్నారు. తుపాను హెచ్చరికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. తీర ప్రాంత జిల్లాల అధికారులను సిద్ధంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రజలు అనవసర ప్రయాణాలు మానుకోవాలని, అధికారిక ప్రకటనలను అనుసరించాలని సూచించింది. కోస్తాంధ్ర: నవంబర్ 1న అక్కడక్కడా భారీ వర్షాలు, నవంబర్ 2, 3 తేదీల్లో చాలా ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, కొన్నిచోట్ల కుండపోత (అత్యంత భారీ) వర్షాలు పడతాయి. నవంబర్ 4న కూడా అక్కడక్కడా భారీ వర్షాలు కొనసాగుతాయి.

రాయలసీమ: నవంబర్ 2, 3 తేదీల్లో చాలా చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణ: నవంబర్ 2 నుంచి 4 వరకు చాలా ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు, నవంబర్ 3న కొన్నిచోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తమిళనాడు, దక్షిణ ఒడిశా, ఛత్తీస్‌గఢ్: ఈ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో కూడా నవంబర్ 2 నుంచి 4 మధ్య భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే సూచనలు ఉన్నాయి.

గాలులు, సముద్రపు అలల ఉధృతి

తుపాను తీరానికి సమీపిస్తున్న కొద్దీ గాలుల తీవ్రత, సముద్రపు అలల ఉధృతి గణనీయంగా పెరుగుతుంది. కోస్తాంధ్ర తీరం వెంబడి నవంబర్ 1 సాయంత్రం నుంచి గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో గాలులు ప్రారంభమై, నవంబర్ 2 అర్ధరాత్రి నాటికి గంటకు 100-120 కిలోమీటర్ల స్థాయికి చేరుకుంటాయి. సముద్రం అత్యంత కల్లోలంగా, అలలు 9 నుంచి 14 మీటర్ల ఎత్తు వరకు ఎగిసిపడే ప్రమాదం ఉంది. తుపాను తీరం దాటే సమయంలో సముద్రపు అలల ఉప్పెన (స్టార్మ్ సర్జ్) కారణంగా తీరప్రాంతంలోని లోతట్టు ప్రాంతాలు సుమారు 1 మీటరు మేర ముంపునకు గురయ్యే ప్రమాదం ఉంది. ముఖ్యంగా బాపట్ల, కృష్ణా, ప్రకాశం జిల్లాలపై ఈ ప్రభావం అధికంగా ఉంటుందని హెచ్చరించారు.

అధికారుల హెచ్చరికలు, సూచనలు

తుపాను కారణంగా భారీ నష్టం వాటిల్లే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. పూరిళ్లు, కచ్చా ఇళ్లకు తీవ్ర నష్టం, విద్యుత్, కమ్యూనికేషన్ స్తంభాలు దెబ్బతినడం, చెట్లు కూలిపోవడం, రహదారులు, రైల్వే ట్రాక్‌లు దెబ్బతినడం వంటివి జరగవచ్చని అంచనా వేసింది. అరటి, బొప్పాయి వంటి ఉద్యాన పంటలకు, వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో అధికారులు పలు సూచనలు జారీ చేశారు: మత్స్యకారులు నవంబర్ 4 వరకు బంగాళాఖాతంలో వేటకు వెళ్లడం పూర్తిగా నిలిపివేయాలి. తీరప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాల ప్రజలు, గుడిసెవాసులు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలి. తుపాను సమయంలో ప్రజలు ఇళ్లలోనే ఉండాలి. బలహీనమైన కట్టడాలలో ఆశ్రయం పొందవద్దు. రైలు, రోడ్డు ప్రయాణాలను అవసరమైతే తప్ప వాయిదా వేసుకోవాలి. అధికారులు జారీ చేసే ట్రాఫిక్ సూచనలను తప్పనిసరిగా పాటించాలి. షిప్పింగ్, పోర్ట్ కార్యకలాపాలను నిలిపివేయాలని, ఆఫ్‌షోర్ ఆపరేషన్లను తాత్కాలికంగా ఆపాలని సూచించారు. మొత్తం మీద, 'మురసు' తుపాను ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర ముప్పుగా పరిణమిస్తున్నందున, ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండి, ప్రభుత్వ సూచనలను పాటిస్తూ, సురక్షితంగా ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

దెబ్బతిన్న 48 గంటల్లో విద్యుత్ పునరుద్ధరణ

ఒకటి తరువాయి వేగంగా బలపడి తీవ్ర వాయుగుండంగా, అనంతరం తుపానుగా మారనుంది. రేపటికి (నవంబరు 2) ఇది పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర తుపానుగా రూపాంతరం చెందుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ తుపాను నవంబరు 3న ఉదయం బాపట్ల సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని, ఆ సమయంలో గంటకు 100 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో ప్రచండ గాలులు వీస్తాయని హెచ్చరించారు. ఈ తుపాను ప్రభావంతో నవంబరు 2 నుంచి దక్షిణ, మధ్య కోస్తా జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు, అక్కడక్కడ అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. నవంబరు 3, 4 తేదీల్లో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు పడతాయని అంచనా వేశారు. ముఖ్యంగా 20 మండలాల్లో అత్యంత భారీ వర్షాలు కురవచ్చని అధికారులు గుర్తించారు. వీటిలో ఏలూరు జిల్లాలో 9, కృష్ణాలో 5, ఎన్టీఆర్ జిల్లాలో 5, బాపట్లలో ఒక మండలం ఉన్నాయి. నవంబరు 3న ఏలూరు జిల్లాలో సగటున 179 మిల్లీమీటర్లు, కృష్ణాలో 163, ఎన్టీఆర్‌లో 161, పశ్చిమ గోదావరిలో 147, గుంటూరులో 119, బాపట్లలో 104 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వివరించారు. భారీ వర్షాల కారణంగా బుడమేరు వద్ద నవంబరు 3న సుమారు 32,500 క్యూసెక్కుల వరద ప్రవాహం రావచ్చని, అలాగే ఎర్రకాల్వ, గోనెలవాగు, జల్లేరు, పంపా వంటి జలాశయాలకు భారీ వరద ముప్పు పొంచి ఉందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. బలమైన గాలుల వల్ల 12 జిల్లాల్లో సుమారు 12,102 నుంచి 15,128 విద్యుత్ స్తంభాలు దెబ్బతినవచ్చని ప్రాథమికంగా అంచనా వేశారు. ఇదే సమావేశంలో, ఇటీవల రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన 'అర్నబ్' తుపాను నష్టం, సహాయక చర్యలపై కూడా అధికారులు సీఎంకు నివేదిక సమర్పించారు. ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనుల పురోగతిని చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. అన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను పూర్తిగా పునరుద్ధరిస్తామని అధికారులు ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు. రాబోయే తుపాను వల్ల ప్రాణ, ఆస్తి నష్టాన్ని వీలైనంత మేర తగ్గించేందుకు అధికార యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉండాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

గతంలో జరిగిన ఏ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఇంతటి స్ఫూర్తి కనిపించలేదు : నేతలతో చంద్రబాబు

రాష్ట్రంలో నేడు జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ సరళిపై ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి పార్టీల ముఖ్య నేతలు, శ్రేణులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పోలింగ్ తీరుతెన్నులను సమీక్షిస్తూ, పోలింగ్ శాతం పెంచేందుకు పలు కీలక సూచనలు చేశారు. టెలికాన్ఫరెన్సులో చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా స్థానిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. "గతంలో జరిగిన ఏ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఇంతటి స్ఫూర్తి కన్పించలేదు. కొన్ని మున్సిపాలిటీల్లో ప్రజలు ఓట్లు వేసేందుకు బారులు తీరడం శుభపరిణామం" అని ఆయన అన్నారు. అదే సమయంలో, కొన్ని ప్రాంతాల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదైన విషయాన్ని ప్రస్తావిస్తూ, ఓటర్లందరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని నేతలకు సూచించారు. "కొంత మంది వృద్ధులు, వికలాంగులు పోలింగ్ కేంద్రాలకు వెళ్లలేకపోవచ్చు. అలాంటి వారిని గుర్తించి, సమన్వయంతో కేంద్రాలకు తీసుకురావాలి. ఎన్నికల నిబంధనలను పాటిస్తూనే పోలింగ్ శాతం పెరిగేలా చూడాలి" అని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కూటమి శ్రేణులకు చంద్రబాబు పలు జాగ్రత్తలు సూచించారు. "ప్రత్యర్థులు రెచ్చగొట్టేలా కుట్ర కోణంలో వ్యవహరిస్తారు. మన శ్రేణులు సంయమనం పాటించాలి. ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుంటే వెంటనే ఎన్నికల అధికారులు, పోలీసుల దృష్టికి తీసుకెళ్లాలి" అని ఆయన దిశానిర్దేశం చేశారు.

పులివెందుల మున్సిపల్ ఎన్నికల్లో ఉద్రిక్తతలు

ఒకటి తరువాయి లాక్కున్నారని మండిపడ్డారు. కొన్నిచోట్ల ఓటర్లను వెనక్కి పంపి, వారి ఓటు ముందే పడిపోయిందని చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో తమ పార్టీ ఏజెంట్ సునందపై దాడి చేయడంతో ఆమె చేతికి గాయమైందని తెలిపారు. ఈ దౌర్జన్యాలపై పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని, ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించిన తమ పార్టీ నేతలు, అభ్యర్థులపై లాఠీఛార్జ్ చేశారని జగన్ ఆరోపించారు. ఘటనలను చిత్రీకరిస్తున్న మీడియా ప్రతినిధులపై కూడా దాడులు జరిగాయని విమర్శించారు.

ఆర్వో కార్యాలయం ఎదుట దీక్ష

పోలింగ్ కేంద్రం నుంచి నేరుగా రిటర్నింగ్ అధికారి (ఆర్వో) కార్యాలయానికి చేరుకున్న జగన్, తమ పార్టీకి చెందిన సుమారు 70 మంది పోలింగ్ ఏజెంట్లతో కలిసి అక్కడే బైఠాయించి నిరసన దీక్ష చేపట్టారు. జరిగిన అక్రమాలు, దౌర్జన్యాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బూత్ కబ్జా, రిగ్గింగ్‌కు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ ఆధారాలతో సహా ఆర్వోకు ఆయన లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల సంఘం పనితీరుపై తీవ్ర విమర్శలు చేశారు. "ఈ ఎన్నికల నిర్వహణ తీరు చూస్తే వ్యవస్థలో సంస్కరణలు ఎంత అవసరమో అర్థమవుతోంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎవరి చేతుల్లో ఉందో అందరికీ తెలుసు" అని వ్యాఖ్యానించారు. తాను ఒక్క పిలుపు ఇచ్చి ఉంటే ఎన్నికలు ఆగిపోయేవని, కానీ ప్రజాస్వామ్య నిబంధనలకు గౌరవం ఇచ్చి సంయమనం పాటించానని అన్నారు. ఈ అక్రమాలకు పాల్పడిన ప్రతి ఒక్క అధికారి భవిష్యత్తులో విచారణ ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఇలాంటి అక్రమాలే జరిగాయని వైసీపీ నేతలు ఆరోపించారు.

మున్సిపల్ పోలింగ్ చాలావరకు ప్రశాంతం

ఒకటి తరువాయి నివేదించినట్లు తెలిపారు. విజయవాడలోని 55వ వార్డులో సాంకేతిక కారణాల వల్ల పోలింగ్ రెండున్నర గంటలు ఆలస్యంగా ప్రారంభమైందని, దీంతో జిల్లా కలెక్టర్ అభ్యర్థన మేరకు అక్కడ పోలింగ్ సమయాన్ని సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 7:30 గంటల వరకు పొడిగించినట్లు పునేఠా వెల్లడించారు. ఓటర్లకు అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ఎన్నికల కమిషన్‌కు ఉన్న అధికారాలను ఉపయోగించి ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. పల్నాడు, అనంతపురం జిల్లాల్లో జరిగిన ఘటనలపై పోలింగ్ సిబ్బంది సాయంత్రం రిసెప్షన్ సెంటర్లకు చేరుకున్నాక, ప్రిసైడింగ్ అధికారుల (పీవో) నుంచి లిఖితపూర్వక నివేదికలు తీసుకుంటామని ఎస్ఈసీ స్పష్టం చేశారు. "నివేదికలు, వెబ్ కాస్టింగ్ ఫుటేజీని పరిశీలించి, ఫిర్యాదుల్లో వాస్తవం ఉందని తేలితే తక్షణమే రీపోలింగ్‌పై ఆదేశాలు జారీ చేస్తాం. రేపు రీపోలింగ్ నిర్వహించి, ఎల్లుండి కౌంటింగ్ చేపట్టాల్సి ఉన్నందున ఈరోజే నిర్ణయం ఉంటుంది. కేవలం ఆరోపణలు, ఫిర్యాదుల ఆధారంగా ఆదేశాలివ్వలేను. నేను ఇచ్చే ప్రతి ఉత్తర్వు న్యాయసమీక్షకు లోబడి ఉంటుంది. కలెక్టర్, ఎస్పీ నుంచి ఆధారం వస్తే వెంటనే చర్యలు తీసుకుంటాను," అని పునేఠా వివరించారు. గతంలో తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్న అన్నమయ్య జిల్లాలో ఈసారి పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని, మదనపల్లెలో కేవలం మూడు చిన్న ఫిర్యాదులు మాత్రమే వచ్చాయని కలెక్టర్ తెలిపినట్లు చెప్పారు. పులివెందులలో జరిగిన ఒక ఘటనపై నివేదిక అందాల్సి ఉందన్నారు. 70 చోట్ల వైసీపీ ఏజెంట్లు లేరన్న ఫిర్యాదుపై వెంటనే స్పందించి, వారికి పోలీస్ ఎస్కార్ట్ ఏర్పాటు చేయాలని ఎస్పీని ఆదేశించినట్లు తెలిపారు. తాను నిష్పక్షపాతంగా, నిబంధనల ప్రకారమే వ్యవహరిస్తున్నానని, టీడీపీ, వైసీపీ రెండు పార్టీలూ తనపై ఫిర్యాదులు చేస్తున్నాయంటే తాను ఎవరికీ కొమ్ము కాయడం లేదని అర్థమని పునేఠా వ్యాఖ్యానించారు. 2021లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 63.8 శాతం పోలింగ్ నమోదైందని, ఈసారి తుది పోలింగ్ శాతం వివరాలు సోమవారానికి వెల్లడవుతాయని ఆయన తెలిపారు.

రాహుల్.. మీరెప్పటికీ ప్రధాని కాలేరు!

ఒకటి తరువాయి మండి పడ్డారు. రాంలీలా మైదాన్‌లో విపక్షాల ర్యాలీకి పోటీగా ఢిల్లీ, రోహతక్, సిమ్లా సహా పలు చోట్ల బీజేపీ భారీ ర్యాలీలు నిర్వహించింది. ఆదివారం చండీగఢ్ పోలీసు శాఖ 60వ వ్యవస్థాపక దినోత్సవ సభలో అమిత్‌షా ప్రసంగించారు. విదేశీ శక్తుల ఆదేశాలతోనే రాహుల్ రామ్‌లీలా మైదాన్ ర్యాలీ చేపట్టారని ఆరోపించారు. గత మూడు దఫాలుగా లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడుతూ వచ్చిందన్నారు. తన కుమారుడిని ప్రధానిగా చూడాలన్న సోనియాగాంధీ కల కలగానే మిగిలిపోయిందని చెప్పారు. 'దీంతో ఆమె 'మాక్ పార్లమెంటు' అనే కొత్త ఆలోచనతో వచ్చారు. రాహుల్‌కు ఓ విషయం చెప్పదలిచాను. మీరు ప్రధాని అవ్వాలనుకుంటే మాక్ పార్లమెంటులోనే జీవితాంతం ఉండండి. ఎందుకంటే మీరెప్పటికీ ప్రధాని కాలేరు. 1984లో సరిగ్గా ఇదే రోజున కాంగ్రెస్ ప్రోద్బలంతో వేల మంది సిక్కులను క్రూరంగా హత్య చేశారు. వేల మందిని సజీవ దహనం చేశారు. చాలా మంది సిక్కులు భయపడి పారిపోయారు. భారీ వృక్షం కూలినప్పుడు భూమి కంపిస్తుందని నాటి ప్రధాని రాజీవ్‌గాంధీ చేసిన వ్యాఖ్యను ఎప్పటికీ మరువలేను. ఇప్పుడాయన కుమారుడు సిక్కుల గాయాలను రేపేలా ఇవాళ ర్యాలీ నిర్వహించారు. నాడు దమనకాండకు పాల్పడినవారిపై కేసులను మోదీ ప్రభుత్వం వచ్చాక తిరిగి తెరిచింది. బాధితులకు తలో రూ.5 లక్షల సాయం చేసింది. దమనకాండను ప్రేరేపించిన కాంగ్రెస్ నేతలను జైలుకు పంపేలా చేసింది' అని దుయ్యబట్టారు. అసత్య ప్రచారంతో, అరాచకాలు సృష్టిస్తూ.. పార్లమెంటు కార్యకలాపాలను అడ్డుకున్నాయని విమర్శించారు. దమ్ముంటే ఓట్ల చోరీపై ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లో చర్చించాలని సవాల్ విసిరారు.

మోదీ ప్రభుత్వాన్ని పడగొట్టాలనే : నడ్డా

మోదీ ప్రభుత్వాన్ని కూల్చాలన్న దురుద్దేశంతోనే.. సిక్కుల అణచివేత జరిగిన రోజున కాంగ్రెస్ ఢిల్లీలో ర్యాలీ చేపట్టిందని కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా ఆరోపించారు. ఇదో పిచ్చి నాటకమని.. కాంగ్రెస్ రాజకీయ భవిష్యత్‌కు ఇక తెరపడినట్లేనని ఢిల్లీలో విలేకరుల సమావేశంలో స్పష్టంచేశారు. విపక్షాల నిరసన ర్యాలీ.. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన మోదీ ప్రభుత్వాన్ని తొలగించి.. భారత ప్రజాస్వామ్యాన్ని అరాచకం, గందరగోళంలోకి నెట్టేందుకు పకడ్బందీగా పన్నిన కుట్రేనని స్పష్టంచేశారు. పండుగల సీజన్‌లో లక్షలాది మంది దుకాణదారులు, వ్యాపారుల ఆదాయాన్ని దెబ్బతీయడం.. దేశాన్ని అప్రతిష్ఠ పాల్జేయడమే దీని లక్ష్యాలని చెప్పారు. నవంబరు 1 భారత ప్రజాస్వామ్య చరిత్రలోనే మాయనిమచ్చగా నిలిచిందన్నారు. సిక్కుల పట్ల చేసిన మహాపాపానికి గాంధీ కుటుంబం ఇప్పటికీ క్షమాపణ చెప్పలేదని.. వేల మంది సోదరీమణులు పసుపు కుంకుమలు పోగొట్టుకున్నారని.. ఢిల్లీలో ఉన్న 'విడో కాలనీ' కాంగ్రెస్ రక్తచరిత్రకు తార్కాణంగా నిలుస్తోందని తెలిపారు. ఇదివరకు జరిగిన నిరసనల కారణంగా చిన్న వ్యాపారులు, వీధి వ్యాపారులు రూ.3 వేల కోట్లు నష్టపోయారని.. తాజా ఆందోళనలతో ధనత్రయోదశి, దీపావళి, ఛఠ్‌పూజ పండుగల వేళ మరో పది వేల కోట్లు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని చెప్పారు. అయినా రాహుల్‌గాంధీకి ఇవేమీ పట్టవని, వ్యాపార, వాణిజ్య సంఘాల వినతిపత్రాలను, లేఖలను ఆయన లక్ష్యపెట్టలేదని ఆక్షేపించారు. విదేశాలకు వెళ్లి భారత్‌ను అవమానిస్తారని.. తిరిగొచ్చాక దేశ ప్రజాస్వామ్యం, ఎకానమీపై దాడి చేస్తారని దుయ్యబట్టారు.

పశ్చిమ ఢిల్లీలో బీజేపీ భారీ ప్రదర్శన..

సిక్కులపై దమనకాండను వ్యతిరేకిస్తూ.. బీజేపీ ఆదివారం పశ్చిమ ఢిల్లీలోని హరినగర్ నుంచి తిలక్‌నగర్ వరకు భారీ పాదయాత్ర నిర్వహించింది. కేంద్ర పెట్రోలియం మంత్రి హర్‌ద?పసింగ్ పురీ దీనికి నాయకత్వం వహించారు. ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు హర్ష్ మల్హోత్రా, ఢిల్లీ మంత్రి మంజీందర్‌సింగ్ సిర్సా, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది హెచ్ఎస్ ఫూల్కా ఇందులో పాల్గొన్నారు. కాంగ్రెస్, రాహుల్‌గాంధీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హరియాణాలోని రోహతక్‌లో జరిపిన ర్యాలీకి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ హాజరయ్యారు. హిమాచల్‌ప్రదేశ్ రాజధాని సిమ్లాలో జరిగిన పాదయాత్రలో అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ, కేంద్ర మాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్ పాల్గొన్నారు.

పులివెందులలో ఈ పరిస్థితికి జగనే కారణం

ఒకటి తరువాయి గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పులివెందులలో ప్రతి వార్డునూ ఏకగ్రీవం చేసిన జగన్ రెడ్డి, ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి నీతులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని లోకేశ్ ఎద్దేవా చేశారు. "గత ఎన్నికల్లో పులివెందులలో ఒక్కరైనా నామినేషన్ వేయగలిగారా? కనీసం పోటీ చేసే ధైర్యం ఎవరికైనా ఉండేదా? అని ప్రజలు ప్రశ్నించాలి. ఆనాడు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి, ఇప్పుడు మేం స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహిస్తుంటే నీతులు చెబుతున్నారు. మా ప్రభుత్వంలో అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్ వేసేందుకు పోలీసు భద్రత కల్పించాం. అందుకే పులివెందులలో కూడా నామినేషన్లు దాఖలయ్యాయి. ఇది ఓర్వలేకే జగన్ స్వయంగా రంగంలోకి దిగారు" అని లోకేశ్ అన్నారు. పులివెందులలో వ్యూహాత్మకంగా అల్లర్లు సృష్టిస్తున్నారని లోకేశ్ ఆరోపించారు. "ఆదివారం మధ్యాహ్నం బెంగళూరు నుంచి ప్రత్యేకంగా పులివెందులకు వచ్చి సమస్యలు సృష్టించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ర్యాలీ నిర్వహించారు. కార్యకర్తలను రెచ్చగొట్టి, వాహనాలను తగులబెట్టించి, ఆ నిందను మా ప్రభుత్వంపై వేస్తున్నారు. గొడవలు సృష్టించిన వెంటనే హెలికాప్టర్‌లో తిరిగి బెంగళూరు వెళ్లిపోయి, జాతీయ మీడియాను పిలిచి తామే బాధితులమని నాటకాలాడుతున్నారు" అని లోకేశ్ విమర్శించారు. రాష్ట్రంలో ఇచ్ఛాపురం నుంచి కుప్పం వరకు స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయని, ఇటీవల విశాఖ, కడప నగరాల్లో కూడా ఎలాంటి సమస్య తలెత్తలేదని లోకేశ్ గుర్తుచేశారు. "అలాంటప్పుడు కేవలం పులివెందులలోనే ఎందుకు సమస్యలు వస్తున్నాయి? దీనికి జగన్ రెడ్డి వైఖరే ఏకైక కారణం. తన కంచుకోటలో ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేయడానికి ముందుకు రావడాన్ని ఆయన జీర్ణించుకోలేకపోతున్నారు" అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై తమకు, తమ ప్రభుత్వానికి పూర్తి విశ్వాసం ఉందని, ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా పూర్తి చేస్తామని లోకేశ్ స్పష్టం చేశారు. పులివెందులలో చోటుచేసుకుంటున్న ప్రతి ఘటన వెనుక జగన్ రెడ్డి ప్రమేయం ఉందని ఆయన పునరుద్ఘాటించారు.

రాప్తాడు ఘటన నేపథ్యంలో నారా లోకేశ్ కీలక ఆదేశాలు

రాష్ట్రంలోని పాఠశాలల్లో విద్యార్థుల భద్రతను పటిష్ఠం చేసే దిశగా ఏపీ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై ప్రతి పాఠశాలలో మొదటి పీరియడ్ ప్రారంభమైన వెంటనే తప్పనిసరిగా గేట్లను మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతపురం జిల్లా రాప్తాడులో ఓ పాఠశాలలోకి చొరబడిన యువకుడు పదో తరగతి విద్యార్థినిపై దాడి చేసిన దారుణ ఘటన నేపథ్యంలో, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా ఈ పటిష్ఠమైన చర్యలు చేపడుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల రక్షణకే తమ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, ఈ విషయంలో పటిష్ఠమైన వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ఆయన పునరుద్ఘాటించారు. ఆదివారం మధ్యాహ్నం బెంగళూరులోని ఓల్డ్ ఎయిర్‌పోర్ట్ రోడ్డులో ఉన్న మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలిని మంత్రి లోకేశ్ పరామర్శించారు. బాలిక ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. దాదాపు 12 గంటల పాటు శ్రమించి సంక్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసిన వైద్య బృందాన్ని ఆయన అభినందించారు. అనంతరం బాలిక కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. బాధిత బాలికను తన సొంత కూతురిలా భావించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వపరంగానే కాకుండా, తాను వ్యక్తిగతంగా, స్థానిక శాసనసభ్యురాలిగా పరిటాల సునీత అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఏ అవసరం వచ్చినా సంప్రదించాలని సూచించారు. రాప్తాడు పాఠశాలలో భవిత సెంటర్ నిర్మాణ పనులు జరుగుతుండటంతో, నిందితుడు కార్మికుడి ముసుగులో లోపలికి ప్రవేశించి ఈ దారుణానికి పాల్పడ్డాడని మంత్రి తెలిపారు. ఈ దాడిని ప్రభుత్వం చాలా తీవ్రంగా పరిగణిస్తోందని, నిందితుడిపై చట్టపరంగా అత్యంత కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళలపై దాడులకు పాల్పడే వారికి అదే చివరి రోజయ్యేలా కఠిన చర్యలు ఉంటాయని, ఈ విషయంలో ఎవరినీ ఉపేక్షించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. దాడి జరిగిన వెంటనే బాలికను ఆసుపత్రికి తరలించేందుకు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేయడంలో తక్షణమే స్పందించిన పోలీసులను మంత్రి అభినందించారు. ప్రస్తుతం బాలిక ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, రాబోయే 48 గంటలు చాలా కీలకమని వైద్యులు తెలిపినట్లు ఆయన వెల్లడించారు. బాలిక సంపూర్ణ ఆరోగ్యంతో సురక్షితంగా ఇంటికి తిరిగి రావాలని అందరూ ప్రార్థించాలని ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో మంత్రి వెంట ఎమ్మెల్యేలు పరిటాల సునీత, బండారు శ్రావణి, మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ, పాఠశాల విద్య డైరెక్టర్ తమీమ్ అన్సారియా తదితరులు ఉన్నారు.

ఇరాన్‌లో మరిన్ని లక్ష్యాలున్నాయ్

ఒకటి తరువాయి సైట్లను చూసుకోవాలి. పికాక్స్ మౌంటెయిన్ అనే ప్రాంతం ఉంది, దాన్ని చాలా వేగంగా పూర్తి చేయవచ్చు" అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ వారంలోనే దాడి ఉంటుందా? అని ఓ విలేకరి అడగ్గా.. "అలాంటి మూర్ఖపు ప్రశ్న ఎందుకు అడుగుతారు? ఒకవేళ నేను దాడి చేస్తే మీకు చెబుతానా?" అని ఆయన ప్రశ్నించారు. ఇరాన్‌తో చర్చలు బాగానే సాగుతున్నా, వారు నమ్మదగిన వారు కాదని అన్నారు. మరోవైపు, ఇరాన్ సుప్రీం లీడర్ మోజ్తబా ఖమేనీ తన సైనిక కమాండర్లతో సమావేశమయ్యారు. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ఇది ఆయన సైనిక అధికారులతో జరిపిన మొదటి అధికారిక సమావేశం. "ఏ స్థాయి లేదా ఏ రకమైన బెదిరింపైనా సరే.. తక్షణ, ప్రభావవంతమైన, భౌగోళిక పరిమితులు లేని ప్రతిస్పందన ఇవ్వాలి" అని ఆయన ఆదేశించినట్టు తెలుస్తోంది.

PRINTED, PUBLISHED AND OWNED DONDLAVAGU BHAVYA,
ARUNODAYA OFFSET PRINTERS"#33-5-9, PAPAIAH STREET, SEETHARAMPURAM, VIJAYAWADA"PH: 0866-2431422, 9346504777
"E-MAIL: ARUNODAYAVJW@GMAIL.COM . EDITOR DONDLAVAGU BHAVYA. 08562-461571 APTEL/2026/A2902